నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 19, ఫిబ్రవరి 2023 16 పేజీలు



## అభిషేకం, పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



16లో...

## హరహర..
# మహాదేవ



ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలు ఓం నం:శివాయ నామస్మరణతో మారుమోగాయి. ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు దేవస్థానాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు వేకువజాము నుండే పరమేశ్వరుని సన్నిధికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ పరమేశ్వరులను కొలిస్తే ముక్తి లభిస్తుందనే నమ్మకంతో మహాశివరాత్రి ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతే కాకుండా ఉపవాస దీక్షలు చేశారు. లింగార్చనలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేక పూజలు, శివజాగరణతో భక్తిభావం ఉట్టిపడేలా శైవక్షేత్రాలు దర్శనమిస్తున్నాయి.

**శ్రీస్వయంభు దర్శనానికి లక్షలాది మంది భక్తజనం**
**శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు**
**భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి పర్వదిన వేడుకలు**

వివరాలు లోపలి పేజీల్లో...







## బ్యాంక్ ఖాతాలకు జాబ్‌కార్డుల అనుసంధానం

ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు. సంబం ధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియ ను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు.

**దరఖాస్తులు చేసుకున్న వారికి జాబ్‌కార్డులు**
**పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు**
**గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులు**

నడిగూడెం, ప్రభాతవార్త
గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించే నిమిత్తం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి. గత 10 రోజులుగా పనులు వేగవంతమయ్యాయి. జనవరిలోనే ఈజీఎస్ అధికారులు పనులను గుర్తించి ప్రతిపాదనలు జిల్లా స్థాయి అధికారులకు పంపారు. పనులు మంజూరు కావడంతో ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం ప్రారంభమయ్యే ముందు పనులు ప్రారంభిస్తారు. వర్షాకాలం మొదలవగానే పనులు

2లో..

## మేళ్ళచెరువుకు ప్యాసింజర్ రైలు

### - పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త
మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం జరిగిన సమావేశ కార్యక్రమాలలో పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం గూడ్స్ రైలు నడుస్తున్న మేళ్ళచెరువుకు ప్యాసింజర్ రైలును ఏర్పాటు చేసేందుకు ఈ ప్రాంత ప్రజలందరికీ ప్యాసింజర్ రైలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టున్నానని అన్నారు. తప్పనిసరిగా ప్యాసింజర్ రైలు కేంద్ర ప్రభుత్వంతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా,



2లో...

పార్లమెంట్ సభ్యులుగా పాతిక సంవత్సరాల నుండి హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలను వేలాది కోట్లరూపాయల నిధులతో అన్ని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశాన న్నారు. అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు, లిఫ్టుల సౌకర్యాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యాభివృద్ధి, వైద్యాభివృద్ధి, దేవాలయాల అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేశానని, ఇంకా

**చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి జరగలేదనడం అవాస్తవం**
మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి

16లో...



2లో...

## శ్రీస్వయంభు దర్శనానికి లక్షలాది మంది భక్తజనం

## బ్యాంకు ఖాతాలకు జాబ్ కార్డుల అనుసంధానం

**(మొదటి పేజీ తరువాయి..)**

నిలిపివేస్తారు. సంవత్సరంలో 100 రోజులు పనులను కూలీలకు కల్పిస్తారు. వేసవిలో పనులు దొరకక గ్రామాల్లో కూలీలు ఖాళీగా ఉంటారు. తీవ్ర ఎండలకు బయటి పనులకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ క్రమంలో ఉదయం వేళల్లోనే కూలీలు ఉపాధి పనులకు వెళ్లి ఎండ తీవ్రం కాక ముందే పనులు పూర్తిగావించుకుని ఇళ్లకు చేరుతారు. గ్రామాల్లో పనులు దొరకక కూలీలు వలసలు పోతుంటే వలసల నివారణలో భాగంగా పనులు కల్పించేందుకు గాను 2005, ఆగస్టు 25న అప్పటి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. గత రెండు దశాబ్దాలుగా పథకాన్ని కొనసాగిస్తుండడంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కూలీలకు ఉపాధి కలుగుతుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారితో ధనిక, బీద అనే తారతమ్యం లేకుండా జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పిస్తున్నారు. ఉపాధి పనులు చేయాలనే ఆసక్తి ఉన్న వారికి ధరఖాస్తు చేసుకున్న వారం, పది రోజుల్లో జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నారు. జాబ్‌కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనులు కల్పిస్తూ రోజుకు రూ. 247 చెల్లిస్తున్నారు. కూలీలు రోజు చేసిన పనిని లెక్కించి అధికారులు వేతనాలు చెల్లిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది పనులు, వేతనాల చెల్లింపులో కొత్త నిబంధనలు అమలు చేస్తుండడంతో కొందరు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు వారికి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా జరిగేలా కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. కొందరు కూలీలకు రెండు, మూడు బ్యాంకు ఖ్రాతాలు ఉన్నాయి. వారి విషయంలో కూడా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుస ంధానం చేసి కూలీలకు నష్టం జరగకుండా చూస్తున్నారు. లేని పక్షంలో పనులు చేసినా వేతనం చెల్లించే అవకాశం ఉండదు. అంతే కాకుండా ఈసారి ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను ఈ ఏడాది విధుల్లోకి తీసుకోవడంతో నిత్యం వారు ఉపాధి పనులను పరిశీలిస్తున్నారు. కూలీల హాజరు శాతం, పనుల పూర్తి తదితర వివరాలను నమోదు చేసి వెంటనే అధికారులకు నివేదికలు పంపుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు పంచాయితీ కార్యదర్శులు కూడా పనులను పర్యవేక్షిస్తున్నారు. వారానికొకసారి పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో అధికారులు మండల స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి పనుల ప్రగతిని అడిగి తెలుసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో పనులు వేగవంతమయ్యాయి. ఇకపోతే పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలకనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు రూ. 600లకు పెంచాలని ఒకవైపు పలు రాజకీయ పక్షాలు, మరో వైపు వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కూలీల వేతనాలను రూ. 600లకు పెంచాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో కూలీలు వలసలు పోకుండా ఉపాధి పనులు కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

# శ్రీస్వయంభు దర్శనానికి లక్షలాది మంది భక్తజనం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి పవిత్రఆలయంలో శనివారం జరుగుతున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో శిరస్సున గంగతో వెలసిన స్వయంభు శివలింగమును దర్శించుకునే కార్యక్రమంలో శివపార్వతులకు ప్రీతిపాత్రమైన, ఇష్టమైన ప్రభల సంబరంలో లక్షలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఆలయప్రాంగణమంతా ఎటు చూసినా పంచాక్షరి శివనామస్మరణతో మార్మోగుతున్నది. మహా శివరాత్రి తొలి అభి షేకములో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు, పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులు పాల్గొన్నారు. వేదపండితులు ఆలయ మర్యాదలతో శాస్రోక్తంగా ఎమ్మెల్యే, ఎంపి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వదించి సత్కరించారు. గణపతిఆరాధన, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పంచామృతా భిషేకములు, సహస్రనామ అర్చనలు, హార తులు, భజన కో లాటములు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, శివపార్వతులకు ఇష్టమైన నృత్యకళా ప్రదర్శనలు అత్యంత వైభవ ంగా కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో వెంకారెడ్డి, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ గుజ్జుల కొండారెడ్డి, కొల్లు దామోదర్ రావు, మహ్మద్ ఇసాక్‌హుసే ్సన్, నాగ దు ర్గాప్రసాద్, సురేష్‌యాదవ్, ఇర్ల నారాయణరెడ్డి, గార్లపాటి వాసుదేవరావు, కొంకపాక వెంకటే శ్వరశర్మ, రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణు వర్ధన శర్మ, శివధనుం జయశర్మ, దోజిపర్తి నర్సిం హారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సిం హారెడ్డి, అన్ని ప్రభుత్వ శాఖల అధి కారులు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతి నిధులు, ధర్మ కర్తలు, జాతర కమి టిల సభ్యు లు, స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు, సిమెంట్ పరిశ్రమల అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువుకు ప్యాసింజర్ రైలు సౌకర్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ప్రజలకు అనేక విధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం శ్రద్ధ తీసుకుంటానని, కృషి చేస్తానని అన్నారు. మేళ్ళచెరువు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర కార క్రమాలు గొప్పగా విజయవంతం కావాలని, ప్రజలందరు మంచి ఆరోగ్యములతో, సుఖ సంతోషములతో జీవించాలని శివపార్వతులను ప్రార్థించుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, శెట్టి రామచంద్రరావు, కాకునూరు భాస ్కరరెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డితోపాటు ఉమ్మడి మేళ్ళచెరువు మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయ కులు పాల్గొన్నారు.

## శంభో శివ శంకర..

**-శ్రీ నీలకంఠేశ్వరుడి ఆలయంలో పోటెత్తిన భక్త జనం**

**-అత్యంత భక్త శ్రద్ధలతో పూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*

మండలంలో మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాలు పోటెత్తాయి. ఆలయాలకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు మహా శివుడిని దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో, మణుగూరు ఏరియా పీవీ కాలనీ శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయం, కొండాయి గూడెంలోని శ్రీ మహా శైవ క్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున గోదావరికి తరలి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి నుండి శివాలయాలకు వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలింగ పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీల నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేంగా ఏర్పాట్లు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు పురుషోత్తం సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. మణుగూరు వాసవీ, వనిత వైభవం క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయం వద్ద మజిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దానధర్మ ట్రస్ట్ నిర్వహకురాలు గంటా రాధ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రభలతో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయానికి ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల కమిటీల నిర్వహకులు పాల్గొన్నారు.



# హిమంతో 'హిరణ్య' స్వామి

**- మంచుతో శివయ్యను తయారు చేసిన నాలుగేళ్ల చిన్నారి**

**- ప్రత్యేక పూజలు చేసిన కుటుంబ సభ్యులు**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

బాలుడే కానీ అందరితో శబాష్ అనిపించుకున్నాడు... మణుగూరు సింగరేణి స్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న బి.సాయిదర్శన్ మదిలో ఒక ఆలోచన వచ్చింది. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఏదో ఒక కొత్తగా చేయాలనే ఆలోచన పుట్టింది. వెంటనే ఏం చేయాలి... ఎలా చేయాలని ఆ విద్యార్థి ఆలోచించసాగాడు.. మట్టితో, లేదా పేపర్లతో, థర్మకోల్‌తో.. ఇలా అన్నింటిని ఆలోచించి ఇవన్నీ రొటిన్‌గా అందరూ చేసేవే... కానీ నేను ఎవరూ చేయనట్టుగా కొత్తగా ఒక శివలింగాన్ని చేద్దామని తలంచాడు. శివనామస్మరణతో మొదలు పెట్టాడు. వెంటనే తనకు ఒక ఉపాయం తట్టింది. అనుకున్నదే తడవుగా శివలింగాకారాన్ని ఎప్పుడూ చూస్తునే ఉంటాం కాబట్టి ఆ శివలింగం ఎలా ఉంటుందో తన మనస్సులో అనుకున్నాడు. వెంటనే కింది భాగం, మధ్య భాగం, పైన లింగాకారం ఇలా మూడు భాగాలుగా చేయడానికి స్టీల్ పాత్రలు వాడాడు. రెండు గిన్నెలలో, ఒక గ్లాసులో నీళ్ల పోసి డీప్ ఫ్రిజ్‌లో ఉంచాడు. డీప్ ఫ్రీజ్‌లో నీళ్ల గడ్డకట్టిన తరువాత వాటిని చూసి బయటికి తీశాడు. వెంటనే ఆ పాత్రల నుంచి ఐస్ ముక్కలను తొలగించి ఒకదానిపై ఒకటి పేర్చి అద్భుతమైన శివలింగాన్ని సదరు చిన్నారి తయారు చేశాడు. అయితే అప్పటి వరకు తాను ఏం చేస్తున్నాడో కూడా చెప్పలేదు. మొత్తం పూర్తి అయిన తరువాత తన తల్లిదండ్రులకు చూపించాడు. శివరాత్రి నాడు శివయ్య దర్శనం కలిగిందంటూ వారు ఆనందం, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయాన్ని తమ ఇరుగుపొరుగు వారికి, బంధుమిత్రులకు తెలపడంతో పాటు ఆ శివలింగాన్ని ఫోటోలు తీసి వాట్సాప్‌లో బంధుమిత్రులకు పంపించారు. ఇది చూసిన వారంతా ఆ విద్యార్థి ఆలోచనను మెచ్చుకున్నారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని అంటారు కదా... అలా శివయ్య ఆజ్ఞతోనే హిమంతో అద్భుతమైన శివలింగాకారం వచ్చిందంటూ అందరూ చిన్నారిని అభినందించారు. కుటుంబ సభ్యులంతా మంచుతో తయారు చేసిన శివలింగానికి పూజలు చేశారు.





## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*

మణుగూరు మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీ సుబ్బారెడ్డి, ఏఎం చారి, నిట్టా జీవరత్నం, శంకరాచారి, నర్సింహాచారి, కటూకూరి శ్రీనివాసరావు, గోసుల శ్రీను, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధుకూమార్ తదితరులు పాల్గొన్నారు.



# శివ నామ:స్మరణతో మార్మోగిన శివాలయాలు

<u>*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>

మండలంలోని శివాలయాలన్ని శనివారం మహాశివరాత్రి సందర్భంగా శివ నామస్మరణతో మార్మోగాయి. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని కాకతీయుల నాటి శ్రీ త్రికూటేశ్వర ఆలయంలో, అనంతారం, పెన్‌పహాడ్ శంబూలింగేశ్వర ఆలయాలు, లింగాల గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర భక్తంజనేయ, నారాయణగూడెం గ్రామంలో కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ భక్త ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. నాగులపహాడ్ శ్రీ త్రికూటేశ్వర ఆలయం పురాతన ఆలయ కావడం, కోరిన కోరికలు వెంటనే తీర్చే పేరు ఉంది. దర్శనానికి విచ్చేసిన ముఖ్యులను, ప్రముఖులను ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి,





గౌరవ అద్యక్షులు కొండ జానికిరాములు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సన్మానించారు. రాత్రి అన్ని ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలీ లక్ష్మీశ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అద్యక్షులు దొంగరి యుగందర్, నారాయణగూడెం కాంగ్రెస్ గ్రామశాఖక అద్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, ఎదుల్ల శివకృష్ణరెడ్డి, బాణాల విజయ్, ఒగ్గు సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

## శివరాత్రి ఫ్లెక్సీల్లో వివాదం

### ఆలయ కమిటీ ఫ్లెక్సీలో పదవులు లేని వాళ్ల ఫోటోలు

### ఎంపీ ఉత్తమ్ ఫోటో లేదని ఆరోపణ

<u>*పెన్‌పహాడ్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో ఫ్లెక్సీల పంచాయితీకి శనివారం తెరలేసింది. శనివారం శివరాత్రి సందర్భంగా గ్రామంలో సర్పంచ్, పాలకవర్గం, గ్రామంమలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ సమేత భక్త ఆంజనేయ ఆలయ కమిటీలు రెండు ఫ్లెక్సీలు వేశారు. కాగా అందులో అధి అధికారికంగా పాలకవర్గం, ఆలయ కమిటీ ఫ్లెక్సీలు వేసి అందులో నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోటోలు వేయకపోవడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి అధికారంగా ఫ్లెక్సీలు వేసి అందులో ఎంపీ ఫోటోలు లేకుండా ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఎంపీ ఫోటో లేకుండా




పాలకవర్గం పేరున ఫోటోలు వేడయం కాక పదవులలో లేని బీఆర్ఎస్ నాయకులు ఫోటోలు గ్రామానికి సంబంధం లేని వారి ఫోటోలు వేశారని పాలక వర్గం పేరున అలా ఎలా వేస్తారని ఆరోపించారు. దేవాలయానికి అందరూ కలిసి చందాలు ఇస్తేనే ఆలయ పూర్తయ్యిందని అన్నారు. అలాంటప్పుడు పార్టీలకు సంబందం లేకుండా పదవులు ఉన్న వారి ఫోటోలు మాత్రమే పెట్టాలని అన్నారు. దీనిపై కలెక్టర్‌కు పిర్యాదు చేయన్నుట్లు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం

<u>*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>



మండల పరిధిలోని నాగులపహాడ్ త్రికుటేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సబ్యులను ఆలయ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ అద్యక్ష ప్రధాన కార్య దర్శులు ఒగ్గు సోమన్న, చెరుకుపల్లి నాగేశ్వరరావునుతో పాటు కమిటీ సబ్యు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు కొండ జానకిరాములు, వైస్ చైర్మన్ ఒగ్గు సతీష్, మచ్చ బక్కయ్య, ప్రెస్ క్లబ్ గౌరవా ధ్యక్షులు దనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, పాలకూరి రవి, కొలిపాక వంశీ, మీసాల నాగయ్య, బొలికొండ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలి

<u>*తుంగతుర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>



ఈ నెల 22న జరిగే సీపీఐ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంతా నాయకులు ఎర్ర అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గోడ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరా డాలన్నారు. ఈ క్రమంలో పిబ్రవరి 22న ప్రజాపంథా ఆవిర్భావ దినో త్సవాలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు కాసర్ల దుర్గయ్య, ఈర్జల వెంకన్న, గొడ్డలి నర్సయ్య, కందుకూరి కొండయ్య, వేర్పుల కరుణా కర్, పరుశరాం, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సందడితో కళకళలాడిన శివాలయాలు

<u>*మద్దిరాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు శివాలయాల్లో పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గోరంట్ల గ్రామంమలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మల్లన్న దేవునికి అంగరంగ వైభవంగా బేరి సప్పులతో గంపలు సమర్పించిన యాదవులు యాదవుల ఆరాధ్య దైవం శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం గంపలతో ఊరేగింపు చేయడం



జరిగింది. శనివారం ఉత్సవాలలో భాగంగా జాగిలాలా ఆట సోమవారం రోజు మల్లికార్జున స్వామి వారి వేషం, కేతమ్మ వేషాలు వేసి కథ చెప్పడం జరుగుతుంది. మంగళవారం రోజున స్వామి వారి గుడి చుట్టూ ఎడ్ల పండ్లు, భక్తుల వాహనాల చుట్టూ ప్రదక్షితం చేయడం యాదవుల ఆనవాయితీ అని శ్రీ మల్లికార్జున స్వామి పూజారి ముండ్ల మల్లయ్య వివరించడం జరిగింది.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

<u>*అర్వపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>





గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషయం శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సైదులు మహేస్(30) ద్విచక్ర వాహనంపై కోదాడ నుండి జాజిరెడ్డిగూడెం వస్తుండగా మండల పరిధిలోని వేల్పుచర్ల స్టేజి వద్ద గుర్తు తెలియని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మహేష్ బీసీ గురుకుల పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్నాడు. రెండు రోజులు సెలవులు కావడంతో స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదం జరిగింది. నెల రోజుల క్రితమే మృతుడి తండ్రి కూడా మరణించారు. దీంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో తీవ్ర విషాయ చాయలు చోటుచేసుకున్నాయి. మృతుని బావ ఉపేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు.

# ప్రవాస భారతీయుడిని సన్మానించిన ఎస్ఐ

<u>*నూతనకల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సుమారు మూడు కోట్లు విలువ చేసే రెండెకరాల స్థానాన్ని 10 సంవత్సరాల క్రితం మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు డాక్టర్ మర్రి సత్యనారాయణరెడ్డిని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ స్థల దాతలు ముందుకు రావడంతో వసతులు కలిగిన భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందని ఇలా దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సన్మానించిన వారిలో ఏఎస్ఐ వెంకటిరెడ్డి సిబ్బంది పాషా వెంకట్‌నారాయణ తదితరులు ఉన్నారు.

# మండలంలో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

<u>*తుంగతుర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>



మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి పర్వదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం శివుడికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

<u>*ఆలేరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*</u>

ఆలేరు పట్టణ, గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శివాలయాల్లో ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఉపవాస దీక్షలు పాటించారు. శివలింగాన్ని దర్శించుకున్నారు. ఉదయం నుండే జనంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. కొల్లూరు గ్రామంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి దంపతులకు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కొలనుపాక కోటిలింగాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎంపి కోమటిరెడ్డి చేయూత

*శాలిగౌరారం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మండలంలోని ఇటుకులపహాడ్‌లో ఇటీవల కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకుడు కొండూరు నాగరాజు మృతిచెందడంతో శనివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, కేతేపల్లి పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు సమరంరెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, సర్పంచ్ అల్లి సైదులు, శివాలయం చైర్మన్ శీలం యాదయ్య, గైగుల్ల అవిలయ్య, సాదుల వెంకన్న, కాంచన నాగరాజు, మూసి డైరెక్టర్ అల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, యం.డి యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


*నకిరేకల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మహా శివరాత్రి హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి పర్వదినం ఒకటిగా పరిగణించబడుతుందని, ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆకాంక్షించారు. శనివారం మహా శివరాత్రి పర్వదినం శుభ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయం, కేతపల్లి మండలం ఇనుపాములలో శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రజలందరూ పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి శుభ ఫలితాలు పొందాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి కృషి చేస్తా : దైద

*నకిరేకల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని నకిరేకల్ నియోజకవర్గ కా ంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్ పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని వీం బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలోని శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి దైద రవీందర్ రూ.10,116లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముద్దం విజయ్, నర్సయ్యచారి, బ్రహ్మచారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వీరేశం

*నకిరేకల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మహాశివుని కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శివాలయం ఆలయం నందు, కట్టంగూర్ మండల కేంద్రంలోని శివాంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలనీ ప్రార్థించారు. లయకారునిగా, అర్ధనారీశ్వరునిగా, హిందువులు కొలిచే ఆ మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్‌పార్టీకి ఎంపిటిసితో సహా పలువురి రాజీనామా

### ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

*కట్టంగూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మండలంలోని అయిటిపాములకు చెందిన ఎంపిటిసి బెల్లి మహాలక్ష్మిసుధాకర్‌యాదవ్ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి పలువురి కార్యకర్తలతో కలిసి శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌లో చేరిన ఎంపిటిసితోపాటు పలువురు నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే చిరుమర్తి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో



బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులపై పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారన్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండలఅధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గుర్రం సైదులు, బీరెల్లి ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

*కట్టంగూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



దైవ చింతనతో ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత లభిస్తోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని శ్రీఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీవారు, పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్‌గౌడ్, గోశిక అంజన్‌కుమార్, గుండు పరమేష్, బుచ్చాల వెంకన్న పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి : ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం రాత్రి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే చిరుమర్తిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ ఎఎంసి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, బీరెల్లి ప్రసాద్, అంతటి శ్రీను, చౌగోని జనార్ధన్‌గౌడ్, శ్రీపాద రామకృష్ణ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ విరాళం

*కట్టంగూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన నిరుపేద బొల్లెద్దు వెంకన్న ఇటీవల మృతి చెందడంతో శనివారం పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నర్సింహ గౌడ్ రూ.ఐదువేల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా పెద్ది బాల నర్సింహ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఉప సర్పంచి అంతటి శ్రీను, బొల్లెద్దు యాదయ్య, గోగు బాలసైదులు, ఐతగోని సైదులు, యర్కల మల్లేష్, జిల్లా యాదయ్య, బొల్లెద్దు నర్సింహ పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా శివపార్వతుల కళ్యాణం

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు పల్లెపహాడ్, దత్తాయపల్లి, మాదాపూర్, అంజన్నగట్టు వీరారెడ్డిపల్లి, వేల్పుపల్లి గ్రామాలో శనివారం శివపార్వతుల కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణాలతో వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. స్వామి కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వడాల వనితశ్రీనివాస్, సొక్కుల మోహన్‌రెడ్డి, వెన్నుకుచ్చి రామ్మోహన్‌శర్మ, జక్కుల శ్రీవాణివెంకటేష్‌యాదవ్, గుడిపాటి శ్రీవాణి అమరసింహారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బిచ్చుల చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ఏడవ వార్డు సభ్యుడు, బిజేపీ నాయకుడు కోట విజయ్ 50 కిలోల బియ్యాన్ని కుటుంబసభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు సొమోల కరుణాకర్, గుండె బోయిన మల్లయ్య, బోయినీ క్రిష్ణయ్య, బాంద్రా శేఖర్, కోట పవన్, కోట జాన్సన్, బిచ్చుల బాలనర్సయ్య, కోట జగదీష్, ఎలుగల భాను, బిచాల కిరణ్, కోట లింగస్వామి, బిచాల ప్రశాంత్ ,ఈదులకంటి చింటూ, గడ్డమీది వంశీ, బిచాల భాను తదితరులు పాల్గొన్నారు.

## బునాది కాలువను ఎప్పటిలోపు పూర్తి చేస్తారో ఎమ్మెల్యే ప్రకటించాలి

### -సీపీయం జిల్లా కార్యదర్శి యం.డీ.జహంగీర్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :




బునాదిగాని కాలువ పనులను ఎప్పటిలోపు పూర్తి చేస్తారో స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి ఎం.డీ.జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం సీపీయం జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల శివారులో బునాది కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.డీ జహంగీర్ మాట్లాడుతూ .. జిల్లాలో 98 కిలోమీటర్ల మేరక ఉన్న బునాది గాని కాలువ బీబీ నగర్, భువనగిరి, వలిగొండ, మోట కొండూరు, ఆత్మకూరు, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో వచ్చి పహిల్వాన్‌పురం చెరువుని మినీ రిజర్వాయర్ చేసి బునాదిగాని కాలువకు అనుసంధానం చేసి రైతాంగానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సీపీయం ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తామని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీయం సీనియర్ నాయకులు అంజిరెడ్డి, సంగు నరేందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, రచ్చ గోవర్ధన్, సత్తయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కాకతీయులు నిర్మించిన శ్రీరామలింగేశ్వర స్వామి శివాలయం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహాశివ రాత్రిని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నువ్వులతో ఏర్పాటు చేసిన శివలింగానికి శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రగౌడ్, పోతాయిగూడెం శ్రీసాయిబాబా ఆలయంలో మరియు పెద్దమ్మగుడి ఆలయంలో శివభక్తులు శివ నామస్మరణతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూదగాని కృష్ణయ్య, పీసీ యాదగిరి, కోమటి మచ్చగిరి, సోమ నర్సయ్య, బుస్స శ్రీనివాస్, గౌరీ శ్రీనివాస్, అట్టూరి అంజయ్య, అర్చకులు పారునంది లక్ష్మణశర్మ, శివభక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నమిల హై స్కూల్‌కు బహుమతి ఇచ్చిన కలెక్టర్, జేసీ, డీఈవోలు

రాజాపేట, ప్రభాతవార్త :




పీపుల్ ఫర్ ఇండియా తరుపున పాఠశాలలో 16 సార్లు కార్యక్రమాలు నిర్వహించి యాదాద్రి భువనగిరి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచిన రాజాపేట మండలం నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డిలు రూ.20వేల విలువైన ప్రింటర్ కం స్కానర్‌ను బహుమతిగా అందించారు. హైదరాబాద్ బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ఈ బహుమతిని తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జేసీ, డీఈవోలు పాల్గొన్నారు.

## శివాలయంలో పండ్లు పంపిణీ చేసిన ఎంపీటీసీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని శివాలయం వద్ద ఆత్మకూరు (ఎం) మండల ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి శివాలయం వద్ద ఉపవాసం ఉన్న భక్తులందరికి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కవిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ .. శివుని యొక్క చల్లని చూపులు మండల ప్రజలందరిపై ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఉపసర్పంచ్ నవ్యభాస్కర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోసు చందర్‌గౌడ్, యాస ఇంద్రారెడ్డి, మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, బొబ్బల ఇంద్రారెడ్డి, రాచమల్ల సత్తయ్య, పోతాగని మల్లేశం, పొన్నగాని జహంగీర్, రామలింగేశ్వర స్వామి, చర్మన్, మాలగ క్రాంతి, లోడి ప్రదీప్, కోరే మల్లేష్,




పంజాల రాజు, పోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మి, నాతి మల్లికార్జున్, యాస మహేందర్, భాను, తవిడి వెంకన్న, ఎం.డీ.అజీం, యాస లక్ష్మారెడ్డి, పోతగాని మల్లేష్, నాతి రాజు, రంగ సత్యనారాయణ, నాతి చంద్రయ్య, లోడి రాజు, విశాల్, పొన్నగాని జయశ్రీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, శివాజీ యూత్ సభ్యులు, నేతాజీ యూత్ సభ్యులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

వలిగొండ, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని శివాలయాల వద్ద భక్తులు శివనామస్మరణతో మారుమ్రోగాయి ముఖ్యంగా వలిగొండ కొండపై ఉన్న ముక్కోటి మహాలింగేశ్వర స్వామిని, శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడానికి శనివారం ఉదయం నుండే భక్తులు కొండపైకి వెళ్ళారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం మహిళలు శివరాత్రి జాగారం చేసే భక్తులు గుట్టపై మహాలింగం బయట పడడం, శివభక్తులు అన్ని ఏర్పాట్లు చేయడంతో అనేక మంది భక్తులు బారులు తీరి అభిషేకాలు, అర్చనలు చేసి శివయ్య అనుగ్రహం పొందామని సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా మత్స్యగిరి క్షేత్రంలో శివాలయంలో భక్తులు పోటెత్తారు. సంగేంలోని భీమలింగేశ్వర స్వామి వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రామస్వామి గుట్టపై నేడు శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

రాజాపేట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం రామస్వామి గుట్ట వద్ద మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేడు ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీపార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహింపబడింది. కళ్యాణం అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ పార్వవతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని రఘునాథపురం సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్ బల్ల వివేక్ కళ్యాణ కర్తలుగా పాల్గొంటున్నారని దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుల శ్రీరామలింగేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రఘునాథపురంతో పాటు కమటం గూడెం ధర్మారెడ్డిగూడెం సాధివెళ్ళి కాసారం, గౌరాయపల్లి, చిన్న గౌరాయపల్లి నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి శ్రీపార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణ తిలకించి తీర్థ అన్న ప్రసాద స్వీకరించి ధన్యులు కావాల్సిందిగా కోరారు.

## పీహెచ్‌సీ స్థాయిని పెంచాలని మంత్రికి వినతి

గుండాల, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని 100 పడకల ఆసుపత్రిగా పెంచాలని కోరుతూ ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎండీ ఖలీలు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ఏకైక ఆసుపత్రి గుండాల పీహెచ్‌సీ మాత్రమేనని, ఇందులో ఇప్పటి వరకు అందుతున్న 24 గంటలు వైద్య సేవలు తొలగించడంతో మండలు ప్రజలు తీరు ఇబ్బందులకు గురవుతున్నారని, పీహెచ్‌సీలో నెలకన్న ఖాళీలను బర్తీ చేయడంతో పాటు సొంత భవనాలు లేని సబ్ సెంటర్‌లకు పక్కా భవనాలు మంజూరు చేయాలని వారు మంత్రికి, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

## హైద్రాబాద్‌లో ప్రారంభమైన అఖండ జ్యోతి యాత్ర

### -పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త :



యాదాద్రి బ్రహ్మోత్సవాలల సందర్భంగా అఖండ జ్యోతి యాత్ర శనివారం హైద్రాబాద్ యాదగిరి భవన్ నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ప్రధాన అర్చకులు నల్లతీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఇతర అర్చక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక వాహనంలో ఈ జ్యోతి యాత్ర రానుంది. ఆలయ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 29వ అఖండ జ్యోతి యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం 21వ తేదీ వరకు అఖండ జ్యోతి యాద్ర యాదగిరి గుట్టకు చేరుకుంటుంది. గ్రామ గ్రామాన భజనలు, డప్పు చప్పుళ్ళు, మంగళహారతులతో అఖండ జ్యోతి యాత్రకు భక్తులు స్వాగతం పలికారు.

## చింతచెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బొడిగే ఎల్లయ్య (70) వైజే ఫంక్షన్ హాల్ వద్ద చింతచెట్టు ఎక్కి చింతపై గల చింతకాయలు దులుపు తుంటే ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి ఒక భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## శైవక్షేత్రాలలో ఘనంగా శివరాత్రి వేడుకలు

### -ఆలయాలలో పోటెత్తిన భక్తజనం

రాజాపేట, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినం, శని త్రయోదశి, మాస శివరాత్రి ఒకే రోజు రావడంతో అత్యంత పుణ్యమైన రోజు కావడంతో శనివారం ఉదయం నుండి భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో అభిషేకాష్టోత్తర పూజలను గావించారు. ఉపవాసాలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాలయాలు ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారి నామస్మరణతో మారుమ్రోగింది. లింగోద్భావ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్చక స్వాములు వైరాగ్యం చంద్రశేఖర్, చలివేదుల వెంకట రామకృష్ణశర్మ, చల్లూరు ఆలయ అర్చకులు శంకు భద్రప్ప, ఇతరులు పండుగ విశిష్టతను తెలిపారు. భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### శివాలయంలో భక్తుల సందడి

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మపురి రామలింగేశ్వరస్వామి ఆలయం, అక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయం, నేరెళ్ల గ్రామంలో గల సాంబశివుని ఆలయంతో పాటు పలు గ్రామాల్లోని శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేలాది మంది భక్తులు శివాలయాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు శ్రీఅక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో శివాలయాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడి కనిపించింది. క్యూలైన్ల ద్వారా భక్తులు దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. అలాగే రాత్రివేళల్లో రామలింగేశ్వర ఆలయ ఆవరణలో మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శివకళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రివరకు శివాలయాల్లో భక్తుల సందడి కనిపించింది. స్థానిక వర్తక, వైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం కోసం స్థానిక నంది విగ్రహం నుండి అక్కపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయం వెళ్లే భక్తులకు ఉచిత వాహన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

## బిజెపి అధికారంలోకి రాగానే రాజన్న ఆలయ అభివృద్ధి

### - కవిత లిక్కర్ కేసుపై కేసీఆర్ నోరు విప్పాలి

వేములవాడ, ప్రభాతవార్త :

బిజెపి అధికారంలోకి రాగానే రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి ఐదేళ్లు గడిచింది అన్నారు. కానీ ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కవిత లిక్కర్ స్కాంపై కేసీఆర్ నోరు విప్పాలన్నారు. స్వాముల నుండి కేసీఆర్ కుటుంబం తప్పించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి నాయకులు గోపు బాలరాజు, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బండ మల్లేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 700 ఏండ్లపై చరిత్ర కలిగిన పురాతన ఆలయం

### శివనామ స్మరణంతో మారుమ్రోగిన శివాలయం కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

రామగిరి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్లలోని 700 సంవత్సరాలపై చరిత్ర కలిగిన పురాతనమైన శ్రీఉమా మహేశ్వర ఆలయం, శివాలయంలో ప్రజల, శివభక్తుల, శివనామ స్మరణంతో ఆలయం మారుమ్రోగింది. వివరాల్లోకి వెళ్ళితే శనివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామంలోని కాకతీయ రాజు ప్రతాపరుద్రుని కాలం నుంచి విరాజిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయలో ప్రతి ఏటలాగే ఈఏడు మహాశివారత్రిని పురస్కరించకొని శివపార్వతుల కళ్యాణంను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ శివపార్వతుల కళ్యాణమహోత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నుంచి సన్నాయిమేళం చప్పుల్లతో గ్రామా ప్రజలు భక్తులు కోలాట బృందాలతో శివరామకృష్ణ భక్త భజన మండలి పురప్రముఖులు ఆలయ కమీటి సభ్యులతో పల్లకిలో విగ్రహలను మోస్తూ స్వామివారి జోడు సేవ, ఎదుర్కోలు కార్యక్రమంను శివనామ స్మరణంతో ప్రజా భక్తులు, నిర్వహుకులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఐదు గంటల నుంచి పెద్ద ఎత్తున పాల్గోన్న భక్తులు శివ నామస్మరణంతో మధ్యాహ్నం వరకు గర్భగుడిలో స్వామి వారికి అభిషేకం, పూజాల్లో పాల్గోని విఘ్నేశ్వరుడు, నాగదేవతల దర్శనంతో పాటు గర్భగుడిలోని శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి, విభూది పూసి, పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనతరం ఆలయ అవరణలోని నవ గ్రహాల విగ్రహాలను దర్శించుకున్నారు. ప్రతివత్సరం వేడుకల్లో భాగంగా గుండా తులసీరాములు ఇంటి నుంచి గ్రామలోని ప్రముఖుల తలంబ్రాలను, విశ్వబ్రాహ్మణుల ఇంటి నుంచి మంగళసూత్రం సొన్నాయి మేళం భాజా భజంత్రీల చప్పుల్లతో తీసుకువచ్చారు. ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో పురోహితుల వేదమంత్రాల మధ్య శివపార్వతుల కళ్యాణమహోత్సవంను కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదే విధంగా ఈ కళ్యాణమహోత్సవంలో పాల్గోన్న రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్ దంపతులను, అదే విధంగా ఏఎల్‌పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లును సర్పంచ్ శాలువాలతో సన్మానించారు. ఈ మహోత్సవంలో పాల్గోన్న ప్రజలకు, భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయ కమీటి నిర్వహుకులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ కొలిపాక సత్తయ్య, గ్రామా సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, మాజీ ఎంపిటిసి కొలిపాక లక్ష్మి, బూరుగు రాజుగౌడ్, బొల్లంపల్లి మల్లయ్య, మోహన్, చెల్పూరి ఓదేలు,రేండ్ల వెంకటస్వామి, కొంతం బాపు, పొట్టాల అంజిరాజు, ఒడితెల శ్రీనివాస్,రేండ్ల వెంకటనారాయణ, ఐదులాపురం అనీల్ చారి,గంట మధుసూధన్ రెడ్డి, కాట కిరణ్ గౌడ్, దోనేటి లక్ష్మినారాయణ, చిందం అనీల్, జాపతి శేఖర్, పడాల ప్రసాద్, బూస కనుకయ్య, రేండ్ల శ్రీనివాస్, మైదం శ్రావణ్, ఉయ్యాల రాజశేఖర్, రాంపెల్లి శ్రీకాంత్, గోలి సామంత్, రాంపెల్లి శ్రావణ్, వకులభరణం శ్రీనివాస్‌చార్యులు, శేషం సురేష్, చంద్ర భర్గవ్, శేషం సతీష్‌శర్మ. కోలేటి రమేష్, తదితరులు భక్తులు అధిక సంఖ్యాలో పాల్గోన్ని వేడుకలను తిలకించి దర్శించుకున్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శివాలయంలో మహాశివునికి శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల క్రిష్ణమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివ, వీరబ్రహ్మేంద్ర స్వామివార్ల కల్యాణ మహోత్సవాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యైటింక్లయిన్ కాలనీలో శివ, వీరబ్రహ్మేంద్ర స్వామివార్ల కల్యాణ మహోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. శనివారం శ్రీ విశ్వ కర్మ శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోవిందమాంబ సమేతమద్విరాట్ పోతులూరి వీబ్రహ్మేంద్ర స్వామి, శివ కల్యాణ మహోత్సవాలు ఘనంగా చేపట్టారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం నుంచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద పండితులు, ఆచార్యులు మారుపాక శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పుణా ్యహావచనం, గణపతి పూజ నవగ్రహ పూజ, మూల విరాట్‌లకు అభిషేకం, రక్షధారణ అఖండ ప్రతిష్ట ఉత్సవ మూర్తులకు విశేష పూజలు, బ్రహ్మ కలష పూజ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట హోమం ఘనంగా చేపట్టారు. మొదట విశ్వకర్మ పథకం ఆవిష్కరణ సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. మధ్యాహ్నం శ్రీ శివ కల్యాణం, వీరబ్రహ్మేంద్ర స్వాముల కల్యాణ మహోత్సవం వేద పండితులు ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షులు నాగమల్యాల రాజమౌళి ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి బొజ్జ వెంకటస్వామి ఆచార్యులు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహాశివరాత్రిని పుర్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో, పెద్దకల్వల గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు భూతగడ్డ సంపత్, తాండూరి శ్రీమాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కారెంగుల రమేష్, కొమ్మ శ్రీనివాస్, దుగ్యాల సంతోష్ రావు, అర్కుటి సంతోష్, దేవరకొండ రాజు, చెవుల తిరుపతి, బొంకూరి నర్సయ్య, డాక్టర్ రమేష్, సంతోష్ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో ఎలిగేడు విద్యార్థి ప్రతిభ

ఎలిగేడు,ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు జన్మదిన పురస్కరించుకొని హైదరాబాద్‌లోని లాల్ బహుదూర్ స్టేడియం హాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలికల చదరంగం పోటీల్లో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటిపెల్లి వినీల,పెద్దపల్లి జిల్లా నుండి ఆడి ప్రతిభ కనబరిచారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్ చేతులమీదుగా మోడల్‌తో పాటు నగదు బహుమతి సర్టిఫికెట్‌ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చదరంగం అసోసియేషన్ అధ్యక్షులు కేస్ ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో ఎడ్ల పందాలు

పెద్దవూర, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):

మండలంలోని చింతపల్లి గ్రామంలో తెలంగాణ తొలి దళిత కవి దున్నా ఇద్దాసు ఆరాధనోత్సవాలు పురస్కరించుకుని మహాశివరాత్రి సందర్భంగా శనివారం జూనియర్‌సైజు విభాగంలో ఎడ్ల పందాలు పండగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టబోయిన గురువయ్యయాదవ్, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల నుంచిఐదు జతలు పాల్గొన్నాయి. యజమానులు తమపై పెట్టుకున్న ఆశలు ఏమాత్రం ఒమ్ము చేయకూడదని గెలిచి పరువు నిలబెట్టాలన్నా తాపత్రయంలో మూగ జీవాలు నువ్వా నేనా అంటూ రంకెలేసుకుంటూ మరీ పరిగెత్తి చూపర్లను ఆనందపర్చి సత్తా చాటాయి. ఈ పోటీలలో ప్రథమ బహుమతి గుంటూరు జిల్లా పత్తిపాడు మండలానికి చెందిన పమిడి అంజయ్యచౌదరి ఎడ్లు మొదటి బహుమతి40,000 గెలుచుకున్నారు. రెండవ బహుమతి పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పెద్దగార్లపాడుకు చెందిన కానాల వెంకటరెడ్డి ఎడ్ల జత రెండవ బహుమతిన 30,000, గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం తక్కెళ్లపాడుకు చెందిన ఎడ్లు మూడవ బహుమతి 20,000ని కైవసం చేసుకున్నాయి. పల్నాడు జిల్లా మహేశ్వరం మండలం పిన్నెల్లికి చెందిన రమేష్ ఎడ్లు, నాల్గవ బహుమతి 15000లు, పల్నాడు జిల్లా గురజాల మండలం మడుగులకు చెందిన కంకిపాటి శ్రీనివాస్ చౌదరి ఎడ్ల జత ఐదవ బహుమతి 10వేలు గెలుచుకున్నాయి. వీరికి దాతల చేతుల మీదుగా ప్రైజ్‌మని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చెన్ను అనురాధాసుందర్‌రెడ్డి, సర్పంచ్‌లు సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, ఎంపిటిసిలు జటావత్ జ్యోతిక్రిష్ణ, పులిమాల కృష్ణారావు, ఉపసర్పంచ్ భారతికొండల్, నడ్డి లింగయ్య, జిల్లా నాయకులు గాలి సైదిరెడ్డి, జంగయ్య, చిలుకూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

పెద్దవూర, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):

మండలంలోని చింతపల్లి గ్రామంలో దున్న ఇద్దదాసు ఆరాధనోత్సవాల సందర్భంగా న్యూకిడ్స్ ఉన్నత పాఠశాల అబ్బాస్ ఎడు ్యకేషనల్ సొసైటీ చైర్మన్ ఎస్‌కె.అబ్బాస్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలు శనివారం అట్టహాసంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టబోయిన గురవయ్యయాదవ్, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరై క్రీడలను వీక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ ఈ పోటీలకు జాతీయస్థాయిలో 18రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొనేలా చేయడం అబ్బాస్ ప్రతిభకు నిదర్శం అని అన్నారు. లీగ్ అండ్ నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీలకు దేశం నుంచి అనేక మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను పరిచయం చేసిన ఘనత అబ్బాస్‌కే దక్కుతుందని అన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఇంత కన్నుల పండుగగా విజయవంతం అవ్వడం సంతోషమని తెలిపారు. ప్రథమ బహుమతి సౌత్ సెంట్రల్ రైల్వే





1,00,000, రెండవ బహుమతి అబ్బాస్ ఎడ్యుకేషన్ సొసైటీ హర్యానా 80,000, మూడవ బహుమతి న్యూఢిల్లీ 60,000, నాల్గవ బహుమతి తమిళనాడు 50,000, ఐదవ బహుమతి వెస్ట్‌బెంగాల్ 40,000, ఆరవ బహుమతి కర్ణాటక 30,000లు, ఏడవ బహుమతి తెలంగాణ 25,000లు ఎనిమిదవ బహుమతి ఉత్తరాఖండ్ 20,000లు, తొమ్మిదవ బహుమతి ఏపి మిషన్ 15,000లు, పదవ బహుమతి అమర్ జ్యోతి హర్యానా 10,000లు ప్రైజ్‌మని, షీల్డులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్తయ్య, గౌరవాధ్యక్షులు గార్లపాటి శేఖర్, సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, ఎంపిటిసి జ్యోతిక్రిష్ణ, ఉపసర్పంచ్ భారతికొండల్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, గాలి సైదిరెడ్డి, నడ్డి లింగయ్య, సీనియర్ క్రీడాకారులు వల్లెబోయిన సత్యనారాయణ, చిలుకూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రుగొండ నందు శ్రీ గంగామల్లికార్జునస్వామి శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

సూర్యాపేట, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త):



పట్టణ సమీపంలో గల ఉండ్రుగొండ నందు గల శ్రీ కోటిలింగేశ్వర గంగామల్లికార్జునస్వామి గుడి వద్ద మహాశివరాత్రి సందర్భంగా గంగామల్లికార్జున స్వామికి 18 పీట్ల ఎత్తుతో నిర్మించిన మహాశివలింగం వద్ద ఏర్పాటు చేసిన సోమలింగేశ్వర స్వామికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ బడుగు సత్యనారాయణశాస్త్రి మాట్లాడుతూ ఉండ్రుగొండ గుట్టపై పురాతన కాలంలో వెలసి శిదిలమై ఉన్న శివాలయాన్ని 12 సంవత్సరాల క్రితం గుర్తించి అట్టి శివాలయాన్ని శుద్ధి చేసి 10 సంవత్సరాల శివరాత్రి ఉత్సవాలు నిర్వహించుట జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వల్ల సైదులు, ఆర్ నర్సిహరావు, బొడ్డు సోమయ్య, భక్తులు ఇండ్ల మనోజ్, బత్తుల నాగరాజు, చైతన్య, యాదగిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా చిన్నారి గండూరి జెస్సిక జన్మదిన వేడుకలు

సూర్యాపేట, ఫిబ్రవరి 18, (ప్రబాతవార్త):




బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌ల కుమార్తె జెస్సిక జన్మదినం సందర్భంగా స్థానిక ఆసుపత్రి నందు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్‌చంద్ర, సెక్రటరీ యాదా కిరణ్, ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అల్పాహారం స్వీకరించడానికి వచ్చిన రోగులు, సహాయకులు, అనాధలు చిన్నారి జెస్సికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ ఇష్టకామేశ్వరీ స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర యువనాయకులు జైవీర్

పెద్దవూర, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):



మండలంలని బట్టుగూడెం గ్రామపంచాయతీ శ్రీ ఇష్టకామేశ్వరీ స్వామిని కాంగ్రెస్ రాష్ట్ర యువనాయకులు జైవీర్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అజిలాపురంలో సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు

మర్రిగూడ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు అధ్యక్షుడు మెగావత్ చందు నాయక్ పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి సేవాలాల్ అని కొనియాడారు.తన జీవిత కాలమంతా గిరిజన అభివృద్ధి కోసం పోరాటం చేసి గిరిజనులను చైతన్యం చేశాడన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయ అంజయ్య, నాను నాయక్, కిషన్ నాయక్, బిమ్మ, రాజిరెడ్డి, యాదయ్య, వెంకటయ్య, రాజు, పరమేష్, శంకర్, కిరణ్, రాము, సురేష్, జగన్, చంటి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

నిడమనూరు, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త



మండల పరిధిలోని వెంగన్నగూడెంలో శనివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, నాయకులు బొల్లం రవి, పిడిగం నాగయ్య, సర్పంచ్‌లు రవి, అర్వ స్వాతి అశోక్, ముప్పారం దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, వున్నం చిన్న వీరయ్య, ఎంపిటిసిలు చిలుముల సంతోష్, నాగేంద్ర నారాయణ, ఆలంపల్లి నరేష్, మాధవి, వనజారెడ్డి, భాస్కర్, నూనె ఉపేందర్, గంగాధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై ఇద్దరు యువకుల మృతదేహాలు లభ్యం

*బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*





బీబీనగర్–పగిడిపల్లి రైల్వే స్టేషన్ల మధ్యన ఇద్దరు యువకుల మృతదేహాలు శనివారం వేర్వేరుగా లభ్యమయ్యాయి. మృతుల్లో ఒక్కరు ముగులు జిల్లా గోవిందరావుపేటకు చెందిన నారమళ్ల నరేష్(29)గా గుర్తించగా ఇతను జగద్గిరిగుట్టలో తన అన్న ఇంటి వద్ద ఉంటూ ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్నాడు. ఇంటికి అని వెళ్లి దిగువ లైన్లు 229/10-12 మైలు రాయి వద్ద మృతి చెందాడు. శ్రీకాకులం జిల్లా లావేరు మండలం వాలేటిపాలెం గ్రామానికి చెందిన గుత్తి శ్రీధర్(26)గా గుర్తించారు. ఇతను విస్తరాకుల యంత్రాలను సప్లై చేసేవాడన్నారు. ఇదే పనిపై శుక్రవారం హైద్రాబాద్‌కు బయలుదేరాడు. కాగా 227/17-17 మైలు రాయి వద్ద మృతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు. ఇద్దరు వివాహితులని, రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని ఉంటారా లేక ప్రమాదవశాత్తు రైలులో నుంచి పడి ఉంటారన్న వేర్వేరు కోణాల్లో పోలీసులు కేసు ధర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రారంభమైన 29వ అఖండ జ్యోతి యాత్ర

*బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



శ్రీ యాదాద్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బర్కత్‌పుర నుంచి శనివారం ప్రారంభమైన 29వ అఖండ జ్యోతి యాత్ర ప్రారంభమైంది. యాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, సంగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కాసుల సత్య నారాయణ గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కన్నుల పండుగగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలు

*బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల వ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం భక్తులతో ఆలయాలన్నీ పోటెత్తాయి. మండంలోని మహా దేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న నిర్మించబడిన ఆలయాల్లో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర ఆలయంలో రుద్రాభిషేకాలు, అమ్మవారి అలంకరణ, స్వామి వారి అలంకరణ అనంతరం ఎదుర్కోళ్లను నిర్వహించి శ్రీ ఉమా మహేశ్వర కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి నంది వాహణ సేవలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఉప సర్పంచు దండెం అనిత ప్రభాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, రాయరావుపేట సర్పంచు బొర్ర



సంతోష రమేష్, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు పంజాల సతీష్‌గౌడ్, రమేష్‌గౌడ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు ఆకుల ప్రభాకర్, దండెం వెంకటేశం, కందాడి వెంకట రాం రెడ్డి, సత్తిరెడ్డి, జస్వంత్‌సింగ్, బాల పుప్ప తదితరులు పాల్గొన్నారు. కొండమడుగు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉమామహేశ్వర కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో చైర్మన్ దేశం శ్రీనివాస్, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు ముక్తా అనంతారం, వెంకిర్యాల, చిన్న రావుపల్లి, రాయరావుపేట, గూ డూరు, జైనపల్లి తదితర గ్రామాల్లో మహా శివరాత్రి సందర్భంగా ఉత్సవాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బట్టుగూడెంలో గల సాయిబాబా ఆలయం శివాయలం ప్రాంగణంలో కాటెపల్లి ఆంజనేయులుగౌడ్ ఆద్వర్యంలో శివరాత్రి పర్వ దినం సందర్భంగా నందీశ్వరుని విగ్రహా ప్రతిష్ట నిర్వహించారు. రాఘవాపురంలోని శివాలయంలో బిజెపి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల వ్యాప_ంగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేశారు. ఇంటిల్లి పాదిగా ఆలయాలకు చేరుకుని పూజలు జరిపారు. శివ పార్వతుల కళ్యాణోత్సవాలు నిర్వహించారు. స్థానిక శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మృహా శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు జరిపారు. భక్తి శ్రద్దలతో అభికేలు, గణపతిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తజనుల జయజయ ధ్వనులు, ఆలయ ప్రధాన పూజారి పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పెద్ది క్షికిషోర్‌శర్మ, రాఘవేంద్రలు ఉప్పల కృ్ణ-కుసుమ, ఉప్పల అశోక్-పద్మల దంపతుల చేత వేలాది మంది భక్తజనుల జయజయ ధ్వనులు, వేద పండితుల మంత్రోత్సవాల మద్య కళ్యాణం కడు కమనీయంగా జరిగింది. కళ్యాణ అనంతరం హరికథ, కాలక్షేప కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగేద్భవ కాలంలో రుద్రాభికేం, బిల్వార్చన, పుష్పార్చన,



అలంకారము, హారతి, మంత్రప్పుం, తీర్ధ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండల్లా ఖాతాల్లో నిధులు

**-విత్‌డ్రా చేసుకోలేని నిస్సాహాయ స్థితిలో సర్పంచ్‌లు**

**-ఆర్ధాకలితో అలమటిస్తున్న కార్మికులు**

**-చేతులెత్తేస్తున్న అధికార గుణం**








*గుండాల, ప్రభాతవార్త :*

ఖజానా నిండా కాసుల ఉన్న నిధులను విత్ డ్రా చేసుకోలేని నిస్సహాయ స్థితిలో సర్పర్‌లు కొట్టుమిట్టాడుతున్నారు. గత నాలుగు మాసాలుగా వేతనాలు లేక ఆర్ధాకలితో గ్రామపంచాయతీ కార్మికులు అలమటిస్తున్నారు. ప్రభుత్వ ఒకవైపు గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం వేస్తున్న దిశగా అడుగులు వేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన వాదన వినిపిస్తున్నాయి. గ్రామాల్లో వివిద అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లుల చెల్లింపుల నిమిత్తం ఆన్‌లైన్‌లో చెక్కులు జనరేట్ చేయడానికి సిస్టర్ సాఫ్ట్‌వేర్ సహకరించడం లేదు. అదే గ్రామపంచాయతీ నిర్వహణలో భాగంగా విద్యుత్ వినియోగించినందుకు విద్యుత్ ఛార్జీల చెల్లింపులకు చెక్కులు జనరేట్ అవుతున్న గ్రామపంచాయతీ నిర్వహణలో చేసిన పనులకు మాత్రం బిల్లులు పాస్ కావడం లేదు. ఇదిలా ఉంటే పని దినం చేస్తే పూటగడవని గ్రామపంచాయతీ కార్మికులు గత నాలుగు మాసాలుగా వేతనాలు లేక అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రత్యేక ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అదికారులు అటు వైపు అడుగులు వేసిన వాతావరణం కనిపిచడం లేదు. కనీసం నిత్యం కడుపును చంపుకుని పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించలేక చేతులెత్తేస్తున్నారు. నిత్యం జీతాల కోసం గ్రామపంచాయతీ చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇంతటి నిస్సాయక స్తితిలో సిబ్బంది కొట్టుమిట్టాడుతున్నా వారికి ఆసరాగా నిలవాల్సిన అధికారులు సైతం తమ చేతిలో ఏమీ లేదని చేతులెత్తేస్తూ దాటవేసే సమాధానం చెబుతున్నారు. ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 421 గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు తమ గోడు ఎవరికి చెప్పుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దినం పనిచేస్తే పూటగడవని కార్మికులు నాలుగు మాసాలుగా వేతనాలు లేక నరకయాతన అనుభవిస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వానికి చెల్లించాల్సిన విద్యుత్ బకాయి బిల్లులతో పాటు పంచాయతీ నిర్వహణలో బాగంగా తీసుకున్న ట్రాక్టర్లకు నెలవారీ వాయిదా ప్రకారం చెల్లించాల్సిన బకాయిలు మాత్రం ఎటువంటి కొర్రీలు లేకుండా సాఫీగా గ్రామపంచాయతీ ఖజానా నుండి నిధులు వెళుతున్నాయి. దీనికి కారణం ప్రభుత్వం గ్రామపంచాయతీల నుండి చెల్లించాల్సిన బకాయిలను రా పట్టుకోవడంలో బాగంగానే గ్రామపంచాయతీ ఖజానాలను ఫీజింగ్ చేసి మరి ఇతర బిల్లులు పాస్ కాకుండా సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఫ్రిజింగ్ చేయించి తమ ఉసురు పంచుకుంటుందని పేరు వెల్లడించడానికి నిరాకరించిన పలువురు ప్రజాప్రతినిధులు "ప్రభాతవార్త"తో వాపోయారు. ఖజానాల్లో కాసులు ఉన్నాయని, పంచాయతీ పాలక వర్గాలు తీర్మాల మేరకు గ్రామపంచాయతీ పరిధిల వివిధ అభివృద్ధి పనులు చేసి నెలలు గడిచి పోయి ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో స్థానిక సర్పంచ్‌లు గత కొన్ని నెలలుగా కొట్టుమిట్టాడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దొరికిన చోటల్లా అప్పులు చేసి గ్రామాల్లో అబివీదనఇధ పనులు చేపట్టి బిల్లుల కోసం చెప్పులు అరిగేలా కొంతమంది సర్పంచ్‌లు ఎదురైనా అధికారి కల్లా మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. నిండుకుండలా ఖజానాలో కాసులు కనపడుతున్న చేసిన పనులకు నిధులను విత్ డ్రా చేసుకోవాలని దుర్భర పరిస్థితి నెలకొనడంతో మండల పరిధిలోని ఒక గ్రామ సర్పంచ్ తన భార్య ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలను ప్రైవేటు వడ్డీ వ్యాపారలు వద్ద తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి పనులు చేసిన మేస్త్రీలకు, మెటీరియల్ ఇచ్చిన వ్యాపారులకు చెల్లించిన దాఖలాలు ఉన్నాయి. గుండాల మండలంలో సుమారుగా 90 మంది గ్రామపంచాయతీ కార్మికులు గత నాలుగు మాసాలుగా వేతనాలు లేక పస్తులు ఉంటున్నారు. నిత్యం వెట్టి చాకిరి నడుమ నలిగి పోతున్న గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించలేక సర్పంచ్‌లు మొఖం చాటేస్తూ కాలం గడపాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వ అదికారులు స్పందించి విద్యుత్ బకాయిల, ట్రాక్టర్, ట్యాంకర్ల వాయిదాల బిల్లుల చెల్లింపు తరహాలోనే గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు, చేసిన అభివృద్ధి పనుల బిల్లులను విత్ డ్రా చేసుకునేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి పంచాయతీ పరిపాలన వ్యవస్థకు ఏ మేరకు అండగా నిలుస్తారో వేచి చూడాల్సిందే ...

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

*దామరచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. ప్రముఖ సంగమక్షేత్రంగా వాడపల్లిలో వేంచేసియున్న మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి, దామరచర్ల మండలకేం ద్రంలోని ప్రాచీన త్రికోటేశ్వరాలయాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పవిత్ర సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం దేవాలయాల మూర్తులను దర్శించుకున్నారు. మండలి చైర్మన్ గుతా_ సుఖేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, వ్యవసాయాభివృద్ధి చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, పిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, సామాజికవేత్త బిఎల్‌ఆర్ ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని లక్ష్మీనర్సింహస్వామి



ఆలయం, గంగమ్మ దేవాలయాన్ని సందర్శించారు. వారి వెంటపలువురు నాయకులు ఉన్నారు.

# శివ నామస్మరణతో మార్మోగుతున్న శివాలయాలు

*తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలతోపాటు మున్సిపాల్టీకేంద్రంలో మహా శివరాత్రి వేడుకలను భక్తులు ఘ నంగా నిర్వహించారు. మండలంలోని జలాల్‌పురం గ్రామంలోని మల్లికార్జునస్వామి, గుండెపురిలో శ్రీబసవలింగేశ్వ రస్వామి, మున్సిపాల్టీకేంద్రంలో గణేష్‌టెంపుల్,పాత గ్రామంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి శివునికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఆలయప్రాంగణంలో రుద్రహోమాలు నిర్వహించారు. జలాల్‌పు రం శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో చైర్మన్ ముత్తినేని సత్యం ఆధ్వర్యంలో రుద్రహోమం నిర్వహించారు. అనంత రం తిరుమలగిరి మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్ పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ఆలయ చైర్మన్ సత్యం, పెద్ది భాస్కర్, మర్ల వెంకన్న, కొమ్మినేని ప్రవీణ్, జయచందర్, నాని తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి పర్వదిన వేడుకలు

*నడిగూడెం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శైవ క్షేత్రాలన్ని ఓం నమ:శివాయ నామస్మరణతో మారుమోగాయి. వేకువజామున భక్తులు తలంటుస్నానాలను ఆచరించి శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అభిషేకాలు నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం నుండే ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. రామాపురం, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, తెల్లబెల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం, కరివిరాల, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు శివరాత్రి వేడుకల్లో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. శివపార్వతుల కళ్యాణం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. మహా శివరాత్రి ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. వల్లాపురం శ్రీ బాలకోటేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.



## పరమేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

*అనంతగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆకాంక్షించారు. శనివారం మహా శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని గోండ్రియాల గ్రామంలోని ఉమా మహేశ్వరస్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలన్నారు. మహాశివుని కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లీలావతి వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ గంగూరు శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు మాగి యాకోబుబ, తుమ్మలపల్లి భాస్కర్, ప్రసాద్‌రెడ్డి, శ్రవణ్, వంటిపులి శ్రీనివాస్, ఖదీర్, నవీన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు

*మునగాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మహా శివరాత్రిని పురస్కరించుకుని మునగాల, మండల పరిధిలోని పలు దేవాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఆలయాల్లో వేకువజాము నుండే ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తూ పూజా కార్యక్రమాలు చేపట్టారు. మండలంలో అతి ప్రాచీన శివాలయమైన తాడ్వాయి శివాలయానికి కోదాడ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని చెరువు గట్టు శివాలయంలో ఆలయ అర్చకులు వారణాసి బుచ్చిరామయ్యశాస్త్రి ఆధ ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణాన్ని చేపట్టారు. అనంతరం పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు సైతం హాజరై పూజా కార్యక్రమాలు చేపట్టారు.

# కోర్టును పరిశీలించనున్న హైకోర్టు న్యాయమూర్తి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, సూర్యపేట జిల్లా పోర్టుపోలియో జడ్జి శ్రీమతి డాక్టర్ రాధారాణి ఆదివారం హుజూర్‌నగర్ న్యాయస్థానాన్ని పరిశీలించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావులు శనివారం విలేకరులకు తెలిపారు. హుజూర్‌నగర్‌కు ఇటీవల అదనపు జిల్లా కోర్టుమంజూరి అయిన నేపథ్యంలో నూతన కోర్టును ప్రారంభించడానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించి హైకోర్టుకు నివేదించనున్నట్లు వారు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం పలకడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది విధిగా ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా వారు కోరారు.

# జలాల్‌పురం ఆలయ చైర్మన్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు


*తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం శ్రీమల్లికార్జునస్వామి ఆలయ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముత్తినేని సత్యంను బిఆర్ఎస్ నాయకులు గిలకత్తుల రాముగౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సతీష్‌కుమార్, పెద్ది భాస్కర్, వర్ల వెంకన్న, ప్రవీణ్, కమిటి సభ్యులు తదితరులున్నారు.

# తెలంగాణ శాసన మండలి డిప్యూటి చైర్మన్‌ను కలిసిన జర్నలిస్ట్ జితేందర్

*తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



తెలంగాణ శాసన మండలి డిప్యూటి చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను శనివారం ఆయన చాంబర్‌లో బండా జితేందర్ శనివారం కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరానని తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి రూ. 55 వేలు విరాళం



*నడిగూడెం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయ అభివృద్ధికి దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన వందనపు సూర్యప్రకాష్‌రావు, భారతమ్మ దంపతులు వారి కుమారుడు రవిచందర్ కుటుంబ సభ్యులు రూ. 55 వేలు విరాళాన్ని శనివారం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం, చెన్నూరు వెంకటేశ్వర్లు, కొండా వెంకటేశ ్వర్లు, దుర్గారావు తెలిపారు. ఈ సందర ్భంగా దాతలను అభినందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీకి ప్రజలను ఓటడిగే అర్హత లేదు

*అనంతగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీకి ప్రజలను ఓటడిగే అర్హత లేదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ నీరు రావడం లేదనే విషయాన్ని తెలుసుకున్న ఆయన గ్రామానికి చేరుకుని చెవిలో పూలు పెట్టుకుని ఖాళీ బిందె నెత్తిన పెట్టుకుని అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలందరికీ మిషన్ భగీరథ నీరు అందించి రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. గ్రామాల్లో నేటికీ పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ పైపులైన్లు వేయలేదని, గ్రామాల్లో పూర్తి స్థాయిలో నీటి ఎద్దడిని నివారించాలన్నారు. రైతులకు రుణమాఫీ,



విద్యార్థులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

పట్టణంలో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో జగన్మాత గోవిందమాంబ జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి ఉత్స వ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో వేదపండితులు కళ్యాణతంతు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం సా ్వమి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా అదే ఆలయంలో ఉన్న కాశీ విశే ్వశ్వర సా ్వమి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండే పెద్ద ఎత్తున పాల్గొని పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో భక్తులు శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జూకూరి



అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోట తిరుపతయ్య, జాయింట్ సెక్రటరీ ఎన్‌వి చారి, గౌరవ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు నాట్య, నాటక కళలను ప్రోత్సహించాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన రిషి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు పావని, నవ్య, అంజలి, రిషికేశ్, దినేచారి, తేజు, శాని ్వ, గీతాంజలి, సుసున్నారెడ్డి బృందంచే డ్యాన్స్ కార్యక్రమాలను ఘనంగా ఏర్పాటు చేశారు. సివి క్లాసికల్ పేరిణి నాట్యం తెలంగాణ నృత్య సంప్రదాయం నటరాజ పూజ అంటూ దీపాలతో నృత్య ప్రదర్శన తరంగం, జానపద నృత్యాలు, రిషి డ్యాన్స్ అకాడమీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పిల్లలచే ఘనంగా నిర్వహించారు. క్లాసికల్ డ్యాన్సులు జానపద నృత్యాలు పలువురిని ఆనందింపజేసి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఆర్డీవో కిషోర్ కుమార్ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభం అవుతుందని విజయీభవ ట్రస్టు వ్యవస్థాపకులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల్లో భయం లేకుండా సులువుగా ఉత్తీర్ణత సాధించేందుకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. విద్యాభ్యాసంలో పరీక్షలు సహజమని వాటిని ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉత్సాహంగా ఉండాలన్నారు. లాఫింగ్ థెరపి, యోగా, ఆరోగ్య సూత్రాలు, ఏకాగ్రత, మేథోశక్తి పెంచుకునే మార్గాలను సూచించారు. ప్రతి దశలో ఎదురయ్యే విజయాలు, సవాళ్లను సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ మాధురిశర్మ, ఉపాధ్యాయులు నీలా శ్వేత, రమాదేవి, హాజీరా, జ్యోతి, భవాని, ప్రమీల, అరుణ, లక్ష్మి, జుబేదా పాల్గొన్నారు.

# మందు పూత... చెట్లు ఎదిగేంత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మండలంలోని పిట్టంపల్లి గ్రామాన్ని హరితవనంలా మార్చుడానికి చెట్ల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. చెదలు పట్టకుండా నివారణ చర్యలు తీసుకుంటున్నారు. వెలిమినేడుకు వెళ్లే రోడ్డులోని ఆ గ్రామ శివారు వరకు గల చెట్లకు కాపర్ సల్ఫేట్, క్లోరోఫైరిపాస్, సున్నం కలిపి చెట్ల మొదళ్లకు పూశారు. తెల్లని రంగు వేసినట్లుగా కనిపిస్తుంది. సామాజిక భాద్యతగా భావిస్తూ కాపాడుతున్నామని సర్పంచ్ ఈసం బాబు, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, పంచాయితీ పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*దామరచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మండలంలోని కొండ్రపోల్ శివారు వజీరాబాద్ మేజర్ కాలువలో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు వాడపల్లి ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. దాదాపు వారం నుండి 10రోజుల క్రితమే కాలువలో పడిపోయి ఉండవచ్చునని మృతదేహం ఆనవాళ్లను బట్టి అంచనా వేస్తున్నారు. దాదాపు 35 నుండి 40 సంవత్సరాల వ యసు ఉండి ముదురు ఎరువు రంగుగల ఫుల్‌హ్యాండ్ చొకా ్క మృతదేహంపై ఉందని, చొక్కాపై ఆక్ ్స ఫర్డ్ టైలర్, కోదాడ అనే లేబుల్ ఉన్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు వాడపల్లి పోలీసులు గానీ, మిర్యాలగూడ రూరల్ సిఐకు గానీ సమాచారం అందించవలసిందిగా కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# మృతురాలి కుటుంబ సభ్యుల పరామర్శ

*నడిగూడెం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన గుమ్మడిదల నాగమ్మ మృతి చెందడ ంతో కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు నలమాద పద్మావతిరెడ్డి శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. నాగమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి శ్రీను, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, నాయకులు ఏపూరి సుధీర్, మోసిన్, వీరారెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకన్న, జానీ, శ్రీను, గోవిందమ్మ, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహరసుత అయ్యప్ప సన్నిధానంలో శివరాత్రి వేడుకలు

*అనంతగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప సన్నిధానంలో మహాశివరాత్రి పర ్వదినం సందర్భంగా వాయులింగేశ్వరుడికి తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. మహిమ గల శని త్రయోదశిన మహా శివరాత్రి రావడం అత్యంత విశేషమని ఆలయ అర్చకులు తెలిపాం శనీశ్వరుడికి తైలాభిషేకం కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో ఒకరి హత్య

*మునగాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



పాత కక్షలను మనస్సులో పెట్టుకుని ఉద్దేశ్యపూర్వకంగా ఒకరిని హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రిలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బచ్చులకూరి బజార్(52)ను అదే గ్రామానికి చెందిన బచ్చులకూరి సంజీవ్ పాత కక్షలను మనసులో పెట్టుకుని గురువారం సాయంత్రం కర్రతో తలపై బలంగా మోదడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయమై మృతుని కుమారుడు నాగార్జున ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు.

# పేకాటరాయుళ్ల రిమాండ్

## భారీగా నగదు పట్టివేత

చిట్యాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



చిట్యాల శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి 12 మందని అదుపులోకి తీసుకుని వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ శివరాంరెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు తోటలో పేకాట ఆడుతున్నారని తెలియడంతో ఎస్ఐ ధర్మ టాస్క్‌ఫోర్స్, పోలీస్ సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేసి 12 సెల్‌ఫోన్లు, మూడు కార్లు, రూ. 3.37 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మర్రిగూడ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన పగిళ్ల రమేష్, ఉట్టి కిరణ్‌లు జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి పేకాటరాయుళ్లను సమీకరించి వారిచే పేకాట ఆడిస్తారని వీరిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని కోర్టుకు రిమాండ్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ధర్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి మానవీయ సమాజాన్ని నిర్మించాలి: సీడీపీవో కవిత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహిళల అక్రమ రవాణాను నిరోధించి మంచి మానవీయ సమాజాన్ని నిర్మించాలని సీడీపీవో కవిత అన్నారు. మండలంలోని ఏపూర్ గ్రామంలోని




గ్రామపంచాయితీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వరక్షడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేటి సమాజంలో ఆడపిల్లలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, అక్రమ రవాణాలో మోసాలు ఎలా జరుగుతున్నవి, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజ్వల సంస్థ ప్రతినిధులు ప్రొజెక్టర్ సహాయంతో బాలికలు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ, ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ సురేష్, శ్రావ్య, స్నేహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని వెలిమినేడు గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని పురోహితుల మంత్రోచ్చరణలు, మేళతాళాల మధ్య అత్యంత వైభవోపేతంగా కన్నుల పండువగా నిర్వహించారు. వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు. గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య యాదవ్, వార్డు సభ్యులు నాతి మంజుల శ్రీనివాస్‌గౌడ్ దంపతులు వధూవరుల తరపున పాల్గొని కళ్యాణ తంతు జరిపించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, సబ్బండ వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు

# ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా, ప్రజా జీవితంలో పాలనా సంస్కరణలు, సంక్షేమ పథకాలతో తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం దక్కించుకున్న టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావుకు భారతరత్న పురస్కారాన్ని అందించి గౌరవించాలని మండలంలోని గుండ్రాంపల్లి టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు సీమ లింగయ్యలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు ఎన్‌టిఆర్ ముఖచిత్రంతో రూ. 100 విలువైన వెండి నాణేన్ని ముద్రించడం హర్షణీయమన్నారు. భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఎన్‌టిఆర్ తెలుగు వాడి ఆత్మగౌరవం నినాదంతో ఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని దక్కించుకోవడం అరుదైన ఘనత అన్నారు. తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఎన్‌టిఆర్‌కు భారతరత్న పురస్కారం ఇచ్చి ఆయన కీర్తిని చిరస్మరణీయం చేయాలని శనివారం వారు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# వెండి నాణెంపై ఎన్‌టిఆర్ ముఖచిత్రం ముద్ర నిర్ణయం హర్షణీయం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ముఖ చిత్రాన్ని రూ. 100 వెండి నాణేంపై ముద్రించాలని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని తెలంగాణ టిడిపి రాష్ట్ర నాయకులు మహ్మద్ జహంగీర్ అన్నారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక రాజకీయ పార్టీ వ్యవస్థాపకుడు మాత్రమే కాకుండా భారత చలనచిత్ర రంగంలో వైవిధ్యమైన పాత్రలు పోషించి ప్రేక్షకుల హృదయాల్లో రాముడు, కృష్ణుడు, భీముడు, భీష్ముడు, ధుర్యోధనుడిగా చెరగని ముద్ర వేసుకున్న మహానటుడని కొనియాడారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే సదుద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సంక్షేమ పరంగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి తెలుగువారి కీర్తి పతాకాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడన్నారు. భారత ప్రభుత్వం ఆ మహానుభావుడి కీర్తిని గుర్తించి రూ. 100 వెండి నాణేంపై ఆయన చిత్రాన్ని ముద్రించాలని నిర్ణయించడాన్ని ప్రతి తెలుగు వాడికి దక్కిన గౌరవంగా భావించి స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆయన చేసిన సేవలను, అభివృద్ధిని గుర్తిస్తూ ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో కోరారు.

# విద్యుత్‌షాక్‌కు పూరి ఇళుదగ్ధ

త్రిపురారం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పడిశెల నాగయ్యకు చెందిన పూరిఇళ్లు శనివారం విద్యుత్‌షాక్‌కు గురై పూర్తిగా దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. శివరాత్రి సందర్భంగా దేవాలయానికి వెళ్లగా అదే సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో విద్యుత్‌షాక్ సర్క్యూట్‌తో ఇళ్లు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఇంట్లో బియ్యం, నగదు, వంటసామాగ్రి కాలిబూడిదైనట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పరామర్శించి 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బాధితునికి ప్రభుత్వపరంగా సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అర్ఐ గుండెబోయిన సైదులు

# దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని అర్హులైన దివ్యాంగులు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను స్వయం ఉపాధి కొరకు రుణం పొందేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరినట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. అమె తెలిపిన వివరాల ప్రకారం దివ్యాంగులు ఈనెల 16 నుండి 28 వరకు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని దివ్యాంగుల జిల్లా సంక్షేమాధికారి సుభద్ర ప్రకటన మేరకు దరఖాస్తులను అన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు.

# 19వ జాతీయ మహాసభలను

## విజయవంతం చేయాలి

### -రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి




మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

19వ జాతీయ మహాసభలను విజయవతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఈనెల 23 నుండి 26 వరకు హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. పార్టీ స్థాపించి 83ఏళ్లు పూర్తయిన సందర్భంగా మొదటిసారిగా హైద్రాబాద్‌లో జాతీయ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీని బలోపేతం చేయాలని, 2023 ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అశయంతో ప్రజాస్వామ్యాన్ని బతికించే విధంగా యువతలో సోషలిజం భావాజాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంఎ సమీఖాద్రి, పరంగి రాము, సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శి బీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి షఫీ, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చెన్నబోయిన నరసమ్మ, పరంగి శాంతికుమారి, యువజన విభాగం జిల్లా నాయకులు నజీర్, సంతోష్, కార్మిక విభాగం జిల్లా నాయకులు ఎండి జలీల్, ఎద్దు ప్రవీణ్, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తమార్కండేయ,శంభులింగేశ్వర స్వామి ఆలయాల్లో కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు



తిప్పర్తి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త :

మహాశివరాత్రి సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండలంలోని రామలింగాల గూడెలోగల భక్త మార్కండేయ స్వామి దేవాలయంలోశనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన నిధులనుండి 2లక్షల రూపాయలతో మినీ ట్యాంకు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. అదేవిదంగా మండలంలోని మామిడాల గ్రామంలో శంభులింగేశ్వర స్వామి పున: ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా ధ్వజ స్థంభానికి 2లక్షల 30వేల రూపాయల విరాళం అందజేశారు. అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఉన్నమునుగోటి యాదయ్య వైద్య ఖర్చులకోసం 25వేల రూపాయలను,గ్రామానికి చెందిన స్వప్న అనే మహిళ అనారోగ్యంతో ఉండటంతో 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి జెడ్‌పిటిసి పుల్లెంల సైదులు,జూకూరి రమేష్ ,బద్దం సుదీర్‌శ్రీనివాస్‌రెడ్డి, వనపర్తి అంజయ్య, ఎంపిటిసి ఎల్లయ్య మట్టయ్య, అంబేద్కర్ నాగరాణి, నాగేశ్వర్‌రావు, పల్లపు వెంకన్న,ఆదిమూలం ప్రశాంత్, ఆలయ కమిటి చైర్మన్ వనపర్తి కొండయ్య,లక్ష్మయ్య, బండి సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వదినాన పరవశించిన దేవరచెర్ల గుట్ట

**.త్రినేత్రుడి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు**

**హరహర నామస్మరణతో మారుమ్రోగిన శివాలయగుట్ట**

*చందంపేట,18,ఫిబ్రవరి, ప్రభాతవార్త:*

చందంపేట యల్మలమంద గ్రామ పంచాయితీ పరిధిలో దేవరచెర్ల మునిస్వామి శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. దాదాపు 3కి.మీ.ఎత్తైన కొండపైన గల మునిస్వామి శివాలయం దట్టమైన అడవి ప్రాంతం.శివలింగంపై జాలువారే





జలాపాతాన్ని తిలకించి భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ గుట్టకు నల్లగొండనుండే కాకుండా వివిద ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం,మంచినీటి సౌకర్యాన్ని భక్తులకు హెల్పింగ్‌నేచర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అందజేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులుకలుగకుండాఏర్పాట్లు చేశారు. ప్రధమచి కిత్స శిభిరాలు,అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ హేమ్లాల్ నాయక్ , గ్రామ సర్పంచ్ నెహ్రూ నాయక్,ఎంపిటిసి కోటి లక్ష్మనాయక్‌లు పేర్కొన్నారు.

# శివనామ స్మరణతో మారుమోగిన కృష్ణా నదీతీరం

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

మహాశివరాత్రి సందర్భంగా శనివారం నాడు నాగార్జునసాగర్ కృష్ణానదీ తీరంలో ఓం నమ:శివాయ శివనామస్మరణలతో మారు మోగిపోయింది. మహాశివరాత్రి సందర్భంగా నాగార్జునసాగర్‌లోని శివాలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్థానాలు ఆచరించి శివాలయాలలో భక్తులు మహాశివుని దర్శించుకున్నారు. నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు సాగర్‌కి రావడంతో ఎక్కడ చూసినా జనసందోహం కనిపించింది.





నాగార్జునసాగర్ జలాశయం మధ్యనున్న శ్రీ ఏలేశ్వర స్వామి గుట్టకు తెలంగాణ టూరిజం వారు లాంచీలు ఏర్పాటు చేయడంతో శనివారం ఉదయం 6గంటల నుండి భక్తుల రాక మొదలైంది. తెలంగాణ ఆం ధ్ర ప్రాంతం నుండి సుమారు 5000మంది భక్తులు టూరిజం లాంచీలలో వెళ్లి ఏలేశ్వరం కొండను దర్శించుకున్నారు. దేవరకొండ పోలీస్ సబ్ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా బందోబస్తు చర ్యలు చేపట్టారు. ఇతర ప్రాంతాల నుండి సాగర్‌కు వచ్చి లాంచీలలో ఏలేశ్వరం కొండకు వెళ్లే భక్ ్తలకు స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార ్యక్రమాన్ని నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా నాగార్జునసాగర్‌లోన సత్యనారాయణస్వామి దేవాలయం, కాత్యాయిని సమేత ఏలేశ్వరం మల్లికార్జునస్వామి, పైలాన్‌కాలనీలోని శివాలయం, శ్రీభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో, టైగర్ వాలీలోని లొద్ది మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, శివకళ్యాణాలు నిర్వహించారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు

## -ఉపవాసాలు, అభిషేకాలు, జాగరణ, దీక్షలతో తొక్కిక్కటిల్లిన దేవాలయాలు

*వేములపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం వేములపల్లి మండలంలో ప్రజలు మహాశివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 12 శివరాత్రులలో మహాశివరాత్రి అత్యంత పవిత్రమైనదని శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి కావడంతో ఇటువంటి కలయిక 144సంవత్సరములకు ఒక మాత్రమే ఏర్పడుతుందని ఇదొక అద్భుతయోగం, అత్యంత పుణ్యకాలం. ఇది మన తరంలో రావటం అదృష్టంగా భావించిన భక్తులు మండలంలోని శెట్టిపాలెం, శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు గ్రామాలలోని శివాలయాలలో ఉదయం తెల్లవారు జామున నుండి భక్తులు మహాశివుడిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండవగా నిర్వహించగా భక్ ్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో శివయ్యకు ఉపవాస దీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, జి.ల్లా నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ నక్క శేఖర్, ఎంపిటిసి పల్లా వీరయ్య, ఉపసర్పంచ్ కట్టా మట్టమ్మవెంకటయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# శివరాత్రి సందర్భంగా గుత్తా ప్రత్యేక పూజలు



*తిప్పర్తి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త :*

తిప్పర్తి మండల కేంద్రంలోని రామలింగాలగూడెంలోని భక్త మార్కండేయస్వామి దేవాలయంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన రాకతో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయంలో పూజలు చేశారు. ఆయన వెంట నల్లగొండ జెడ్‌పి ఫ్లోర్ లీడర్ ,తిప్పర్తి జెడ్‌పిటిసి పాశం రామ్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ముత్తినేని శ్రీదేవి శ్యాంసుందర్, ముత్తినేని అనూష నాగేశ్వర్‌రావు, దేవాలయ చైర్మన్ వనపర్తి కొండయ్య, నల్లగొండ కౌన్సిలర్ యామా దయాకర్, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్; జాకటి మోష, నలపరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కంచర్ల



*తిప్పర్తి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త :*

తిప్పర్తి మండల కేంద్రంలోని రామలింగాలగూడెంలోని భక్త మార్కండేయస్వామి దేవాలయంలో నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి,మండలపార్టీ ప్రధానకార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, ఎంపిటిసిలు,సర్పంచులు,తదితరులు

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

*వేములపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

అతివేగంగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి వేములపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన బాయమ్మ(67) ఆసుపత్రికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు దాటుతుండగా నల్లగొండ నుంచి మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళ్లుతున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గుండెబోయిన బాయమ్మకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత ్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మృతురాలికి ముగ్గురు కుమారులు వీరిలో గుండెబోయిన అంజయ్య మృతి చెందగా ఇద్దరు గుండెబోయిన రామయ్య, గుండెబోయిన లక్ష్మయ్యలు ఉన్నారు. మృతురాలి కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దరా ్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు.



# దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

మండలంలోని పేరూరు శ్రీచెన్నకేశవులస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం పేరూరు గ్రామంలో అత్యంత పురాతన క్షేత్రమైన శ్రీచెన్నకేశవులస్వామి దేవస్థాన శంకుస్థాపనకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం శ్రీస్వయం భూసోమేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత ం ఎంతోకృషి చేస్తుందని, సమాజంలో ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, హాలియా మార్కెట్ చైర్మన్లు జవాజీ వెంకటేశ్వర్లు, ఎంపీపీ సుమతి పురుషోత్తం, జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, పేరూరు దేవాలయ చైర్మన్ రాయణబోయిన రామలింగయ్య, సీఐ అంజనేయులు, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కేవీ రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం



రంజిత్‌యాదవ్, మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ రావుల చిన భిక్షంయాదవ్, తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, రావుల రాంబాబుయాదవ్, నాయుడుపాలెం, కొట్టాల, వీర్లగడ్డతండా సర్పంచ్‌లు, అల్లి పెద్దిరాజుయాదవ్, నడ్డి లింగయ్యయాదవ్, అంజనేయులు, పసుల ప్రసాద్‌యాదవ్, మనది పురుషోత్తంయాదవ్, మాధవరం నరేందర్‌రావు, వెంకటయ్య, మొగులయ్య, అంజిబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాచనపల్లి గ్రామాభివృద్ధికి కృషి



*మాడ్గులపల్లి , ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలాభివృద్ధికి మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గ్రామపంచాయతీ సర్పంచ్ జూలకంటి పద్మశ్రీనివాస్‌రెడి ్డ అన్నారు. మాడ్గులపల్లి మండలం మాచనపల్లి గ్రామంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామంలో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ జూలకంటి పద్మశ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంజిరాల దిలీప్‌కుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి దాతల కృషి అభినందనీయం

*- మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి*

హాలియా, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః దేవాలయ అభివృద్ధికి దాతలు చేసిన కృషి అభినందనీయమని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం పేరూరు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీస్వయం భూసోమేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతత కోసం, సమాజంలో చెడు చేయకుండా ఉండేటందుకు, సమాజంలో ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అయన సూచించారు. అయన వెంట అలయ నిర్మాణ కమిటీ చైర్మన్ అర్కపల్లి అంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్లగొండ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, శాగం పెద్దిరెడ్డి, రావుల



శ్రీనివాస్‌యాదవ్, పోశం శ్రీనివాస్‌గౌడ్, పాంపాటి శ్రీనివాస్, రవి, బాలునాయక్, నాగేందర్‌నాయక్, కోట నాగిరెడ్డి, రామలింగం, శ్రీనివాస్, పెద్ద అస్గర్, ఎస్కే ఘని, రషీద్ తదితరులు ఉన్నారు.

# శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు ..

*మఠంపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మహా శివరాత్రిసందర్భంగా మండలంలోని వివిధ శివాలయాలు భక్తుల తాకిడితో శివనామస్మరణతో మారో ్మగాయి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లిలో కొలువై ఉన్న శివాలయం, పెదవీడు, యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, మండలకేంద్రంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునుండే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజాకార్య క్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని శివాలయంలో సాయంత్రం శివకళ్యాణం కన్నుల పండువగా వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

*తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలకేంద్రంలోని గణేష్ టెంపుల్ వద్ద శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఆలయాల్లో పోటెత్తారు. దానిలో భాగంగా శనివారం శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కిరణ్‌శర్మ, ఇమ్మడి సోమనర్స య ్య దంపతులు, గుండా ఈశ్వరయ్య దంపతులు, సుధాకర్, దొడ్డా రమేష్, శివకుమార్, మున్సి పల్ వైస్ చైర్మన్‌ఎస్.రఘునందన్‌రెడ్డి, భద్రయ్య, భకు ్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

పరమేశ్వరునికి ప్రీతి కరమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తన స్వగ్రామమైన మండలంలోని నక్కలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీ జల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారిని కొలుచుకున్నారు.ఆయన వెంట బండ అమృతారెడ్డి, గోనా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,ఎంపిటిసి కనుకు అంజయ్య, స్థానిక సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, నాయకులు చనేటి సత్తయ్య, వరికుప్పల వెంకన్న, గుత్త కరుణాకర్ రెడ్డి, సుఖేందర్ , డెంకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ప్రత్యేక పూజలు



*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

పరమేశ్వరునికి ప్రీతి కరమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తన స్వగ్రామమైన మండలంలోని నక్కలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీ జల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారిని కొలుచుకున్నారు.ఆయన వెంట బండ అమృతారెడ్డి, గోనా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,ఎంపిటిసి కనుకు అంజయ్య, స్థానిక సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, నాయకులు చనేటి సత్తయ్య, వరికుప్పల వెంకన్న, గుత్త కరుణాకర్ రెడ్డి, సుఖేందర్ , డెంకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూ జలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

## పంచాక్షరీ మంత్రంతో మార్మోగిన దేవాలయాలు

## బారులు తీరిన భక్తులు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని శివాలయాల్లో కూడా ఉత్స వ శోభ సంతరించుకుంది.ఉపవాస దీక్షతో పంచాక్షరీ నామంతో భక్తులు స్వామి వారిని కొలుచుకోడానికి బారులు తీరారు.భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఆలయాల్లో కూడా ఏర్పాట్లు చేశారు.జిల్లాకే తల మానికమైన చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో జిల్లా నలుమూలనుడే కాకుండా అనేక ప్రాంతాల నుండి కూడా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.పంచాక్షరీ నామంతో మూడు గుండ్లు మారుమ్రొగిపోయాయి.వేలాదిగా భక్తులు క్యూలైన్లలో బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు.మండలంలోని వివిధ శివాలయాలు శివారాత్రి



ఉత్స వాలకు రంగురంగుల పూలతో అందంగా అలంకరించడనవి.భక్తులు ఆలయాలకు విచ్చేసి స్వామిని కొలుచుకుని మొక్కులు తీర్చుకున్నారు.అభిషేకములు, అర్చనలతో ఆలయాలు ఆధ్యాత్మిక వాతావరణంతో అలరారాయి.అన్ని ఆలయాలలో కూడా ప్రత్యేక అభిషేకములునిర్వహించారు.స్వామివారి కళ్యాణానికి సిద్ధమ య్యాయి.కార్యక్రమాలలో ఆయా ఆలయాల అభివృద్ధి కమిటి సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# యాతవాకిళ్ల శివాలయం హుండీలో మలేషియా కరెన్సీ..

*మఠంపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో కొలువై ఉన్న శంభు బసవ లింగేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్స వాలను ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్స వాలలో భాగంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి పలు కానుకలు సమర్పించుకున్నారు. కాగా ఒక భక్తుడు మలేషియాకుచెందిన కరెన్సీ నోటు, ఒక రిగ్గట్‌ను సమర్పించుకునా ్నడు. దాని విలువ ఇండియా కరెన్సీతో పోలిస్తే రూ.18.50 అని తెలుస్తుంది.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్.శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి అభిషేకార్చనలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.భగవంతునికి ఉపవాస దీక్షతో పాటు మన మనసులోని కల్మషాలను అర్పించి సద్బుద్ధిని ప్రసాదించాలని ప్రతీ ఒక్కరూ పరమేశ్వరుని ప్రార్ధించాలని ప్రశాంతమైన మనస్సుతో పూజలలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్ పావని, నడింపల్లి నరేశ్, మహేశ్,



వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్, శివశంకర్, చొల్లేటి శ్రీనివాసాచారి, అర్ధం శేఖర్, ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మలు ఉన్నారు.అనంతరం ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వారిని స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు.

## బౌద్ధమగుళ్లలో గుత్తా ప్రత్యేక పూజలు

అడవిదేవులపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

అడవిదేవులపల్లి మండలం సత్రశాలనందు కృష్ణ నది ఒడ్డున కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ పంచాయతన సోమేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ శాసన సభ్యులునల్లమోతు బాస్కర్‌రావు , తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆలయ అర్చకులు,ఆలయ చైర్మన్ వారిని శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ పూజా కార్యక్రమాల్లో డిసిఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి ధనావత్ బాలాజినాయక్, మాజి ఎంపిపి కురాకుల మంగమ్మ చిన



రామయ్య, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, బండి వెంకటేశ్వర్లు, జీలకరకుంట సర్పంచ్ కుర్ర పకీర, పలు గ్రామాల సర్పంచులు, మాజి ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు శివాలయాల్లో శివరాత్రి మహోత్సవ వేడుకలు

కేతేపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వరస్వామి దేవాలయం,అదేవిదంగా చెర్కుపల్లి శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పూజలు నిర్వహించారు. శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూజలు చేశారు.అదేవిదంగా మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం శివాలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. పలు దేవాలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పూజర్ల శంభయ్య, గుత్త మదవ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నేతి రామలింగం, సర్పంచ్ బోస్క ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా గోస-బిజెపి భరోసా

కొండమల్లేపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ శక్తి కేంద్ర కార్నర్ సమావేశం శనివారం కోల్ ముంతల పహాడ్ బూత్‌లు 119,120,121లలో శక్తి కేంద్ర ఇంచార్జ్ చిలువేరు శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి , కెసిఆర్ వైఫల్యాలను ఎండగట్టాలని అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్, బూత్ కమిటి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీను ,రామవత్ విజయ్‌కుమార్, ఉప్పల శ్రీశైలం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్, ఉపాధ్యక్షులు మాచర్ల వెంకటయ్య, కుంభం యాదగిరి, పాక నగేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తుమ్మడబోయిన తారయ్య, నెల్లికంటి గోపి, ఎలిజర్ల శ్రీను,బొడ్డుపల్లి యాదయ్య, వివిద బూత్‌లనుండి విచ్చేసిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శివరాత్రి ఉత్సవాలు ..

చింతలపాలెం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండల పరిధిలోని చింతిర్యాల గ్రామంలో శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి శ్రీగంగాపార్వతి సమేత శ్రీనీలకంఠేశ్వరస్వామి 31వ కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి కళ్యాణ మహోత్సవం నిర్వహించి అనంతరం భక్తులకు తీర్దప్రసాదాలు అందించారు. శనివారం తెల్లవారుజామున గంగా పార్వతి సమేత నీలకంఠేశ్వరస్వామికి సుప్రభా తసేవ, రక్షాబంధనం, అఖండ దీపారాధాన, అభిషేకాలు, మంగళనీరాజనాలు శాస్రోక్తంగా అర్చకులు,పురోహితులు నిర్వహించారు. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి మూలగుండ్ల కృష్ణారెడ్డి, తిరుమలపురపు రామయ్య, తిరుమలపురపు శ్రీను, తిరుమలపురపు కోటేశ్వరరావు, మూలగుండ్ల శివారెడ్డి, మూలగుండ్ల గోపిరెడ్డి దంపతులు పీటల మీద కూర్చుని స్వామివార్లకు కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. నేటి నుండి ఎద్దుల పందేలు, ఇరు రాష్ట్రాల స్థాయి క బడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక రు ఈ మహోత వాలను తిలకించగలరని గ్రా మ పెద్దలు, ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## భక్తులకు అన్నదానం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి దర్శనానికి వచ్చే భక్తుల కొరకు యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ వమెరియు వృధ్ధాశ్రమం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి నెల అమావాస్యకు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో సత్రం నిర్వాహకులు మీలా సోమయ్య, రంగా శేఖర్, మీల వరలక్ష్మి, నల్లగొండ శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుని నియామక సమావేశం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షునిగా చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని నియామకం సందర్భంగా సోమవారం ఉదయం నల్లగొండ జెడిప ఆఫీసులో నిర్వహించనున్న సమావేశానికి మండలంలోని రైతు బంధు గ్రామ శాఖ అధ్యక్షులందరు హారుకావాలని మండల రైతు బంధు కమిటి, రైతు బంధు సమితి కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి కోరారు.సమావేశానికి రాష్ట్ర మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు పాల్గొంటారని ఆయన అన్నారు.

## హమాలీలకు సంక్షేమ సమాఖ్య ఏర్పాటు చేయాలి

కేతేపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త సంక్షేమ సమాఖ్య ఏర్పాటు చేయాలని పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన హమాలిల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులకోసం మొసలి కన్నీరు కార్చే బిఆర్ఎస్,కేంద్ర బిజెపి త్రభుత్వం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ప్రభుత్వాలు కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతమల్ల శేషు, ఇరుగు ధనరాజ్, కుకుట్ల సైదులు, చింతమల్ల వెంకన్న,గూడపూరి మహేష్,రాములు ముదిరాజ్, బొప్పని మహేష్, గోపగోని సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలు ప్రారంభం

నాంపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ పోటీలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి ప్రతాప్‌రెడ్డి, పెద్దిరెడ్డి, షేక్ చాంద్‌పాషా, ఎస్ఐ నాగరాజుగౌడ్, కోట రఘునందన్, అల్లంపల్లి ఆనంద్, కర్నాటి శ్రీనివాసులు, తిప్పని వెంకట్‌రెడ్డి, కస్తూరి, భవాని, కర్నె యాదయ్య, దేవిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నాంపల్లి సంజీవ, గంజి సంజీవ, కోరే శివ, గంగోలి, కోరే రవి, రాశిక వెంకటయ్య, జయరాం, జాఫర్ పాల్గొన్నారు.

# ఛాయా సోమేశ్వరాలయ ప్రత్యేకతకు గుర్తింపు తేవాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఎంతో విశిష్టమైన చరిత్ర కలిగిన పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలకు దేవాదాయశాఖ, ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా కృషి చేయాలని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శనివారం పట్టణంలోని ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఛాయా సోమేశ్వరాలయానికి ఎంతో ప్రత్యేకత ఉందని, గర్భగుడిలో శివలింగంపై ఛాయ పడడం అది ఎక్కడి నుండి వస్తుందో నేటికీ అంతు చిక్కని విశిష్టత ఆలయానికి ఉందన్నారు. ప్రభుత్వం ఇలాంటి దేవాలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సూచించారు. కరోనా సమయంలో ఎంతో మంది చనిపోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా చితికిపోయారని, మళ్లీ ఇలాంటి విపత్తు భవిష్యత్‌లో రాకుండా చూడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన వెంట జడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, జూలకంటి సైదిరెడ్డి, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, బుర్రి యాదయ్య రజిత, పెరిక వెంకటేశ్వర్లు, జానీ, గడిగ హిమబిందు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# కెసిఆర్ హయాంలోనే దేవాలయాలకు మహర్దశ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే దేవాలయాలకు మహర్దశ సంతరించుకుందని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం ఆయన పలు శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాయా సోమేశ్వరాలయంలో భక్తులనుద్దేశించి మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. అలాంటి దేవ దేవుని సన్నిధిలో భక్తిప్రపత్తులతో నిష్ఠ నియమాలతో అత్యంత వైభవంగా మహాశివరాత్రి జరుపుకుంటున్నామన్నారు. మొదటిసారిగా నల్లగొండ పట్టణ పురవీధుల్లో పచ్చల, ఛాయా సోమేశ్వర నగరోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దత్తత తీసుకున్న ఈ నల్లగొండ నియోజకవర్గంలో దేవాలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. రూ. 10 కోట్ల ఖర్చుతో ఛాయా సోమేశ్వర ఆలయాన్ని అభివృద్ధిపరుస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దేవదేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ అలకుంట్ల నాగరత్నం రాజు, కౌన్సిలర్లు, దేవాలయ కమిటీ చైర్మన్లు గంట్ల అనంతరెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలి

### విద్యాప్రదాత కుంభం శ్రీనివాసరెడ్డికి సన్మానం

మర్రిగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త


మండల పరిధిలోని మేటిచందాపురం ఇందుర్తి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తుండడంతో సమస్యను తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు కుంభం శ్రీనివాసరెడ్డి పాఠశాలలో ఇరువురు విద్యావాలంటీర్లను నియమించారు. వారికి ఆయన వంతుగా ఒక్కొక్కరికి నెలకు రూ. 5 వేల చొప్పున సంవత్సరానికి సరిపడా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలియడంతో ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యావాలంటీర్లు విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలను బోధించి వారి ఉన్నత భవిష్యత్‌కు మార్గదర్శకులు నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి, ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, విద్యావాలంటీర్లు రాధిక, శిరీషలు ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇందుర్తి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో నాగుబండి నర్సింహ శేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ కుంభం వెంకటరెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# విద్యతోనే దేశాభివృద్ధి

శాలిగౌరారం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విద్యతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని లయన్స్ క్లబ్ జిల్లా ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ గ ందూరి కృపాకర్ అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో గురజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృపాకర్ మాట్లాడుతూ నేడు విద్యకు ఎంతో ప్రాముఖ్యత పెరిగినందున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. పాఠశాలలోని 30 మంది బాలిక కోలాట బృందానికి డ్రెస్ కోడ్ కింద చీరలు ఇస్తానని కృపాకర్ తెలిపారు. పాఠశాలకు ఐదు కుర్చీలు కేడా అందజేస్తానన్నారు. అనంతరం శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, జిల్లా మెంబర్స్ దేవరశెట్టి పెద్దశ్రీనివాసులు, బాణాల రాంరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, కోశాధికారి మారోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు బచ్చు ఆంజనేయులు, ప్రతినిధులు చామల మహేందర్‌రెడ్డి, ఆకవరం అశోకాచారి, మారం వేణుగోపాల్‌రెడ్డి, రామడుగు వెంకట్రామశర్మ, కొడవకంటి సుబ్రహ్మణ్యంశర్మ, గుండ్ల రామ్మూర్తి, దామెర్ల శ్రీనివాస్, చిరబోయిన శ్రీనివాస్, భీష్మచారి, చిరబోయిన రమేష్, బల్లెం ప్రణయ్ తరంగ్, వడ్లకొండ భిక్షం తదితరులు పాల్గొన్నారు.




## తమ సామరస్యానికి ప్రతీక రాచకొండ ఉత్సవాలు :

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాచకొండ ప్రాంతంలోని గాలిబ్ శాహిద్ దర్గా ఉత్సవాలు, స్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి- అరుణ సందపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచకొండలోని పసురాతనమైన ప్రాచీన మహా శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాలిబ్ షాహిద్ దర్గాలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దట్టీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాచకొండలో ఉన్నటువంటి అద్భుత కట్టడాలు, దేవాలయాలను రాబోయే తరాలకు ఆదర్శనీయంగా చేయాలన్నారు. రానున్న రోజుల్లో రాచకొండను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ సదర్భంగా రాచకొండలోని శివాలయం, లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యాటక ఉత్సవాల సందర ్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను, ఫోటో ఎగ్జిబిషన్లను తిలకించారు. ఉత్సవాల్లో పేరుని నృత్యం ఒగ్గు కళాకారులచే ప్రదర్శనలు నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీటిసి వీరమల్ల భానుచి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి, సర్పంచులు గణేష్, శ్రీను, ప్రముఖ్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బొడిగె వెంకటేశం, మన్నె చింత్రసేనారెడ్డి, మోత్యా నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులున్నారు.

## ఇటుకులపహాడ్ ఆలయంలో ఎంపి కోమటిరెడ్డి పూజలు

శాలిగౌరారం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్‌లో మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపి కోమటిరెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, కేతేపల్లి పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు నమరంరెడ్డి, వద్దే భూపాల్‌రెడ్డి, సర్పంచ్ అల్లి సైదులు, శివాలయం చైర్మన్ శీలం యాదయ్య, గైగుల్ల అవిలయ్య, సాదుల వెంకన్న, కాంచన నాగరాజు, మూసి డైరెక్టర్ అల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, యం.డి యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పరమశివుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పరమశివుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పచ్చల, ఛాయా సోమేశ్వర ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు కిషన్‌రెడ్డిని సన్మానించారు. మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి, కౌన్సిలర్లు ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్, ఆలయ చైర్మన్ శిరసు మహేష్, వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కొడదల యాదగిరి, ఆకుతోట వెంకట్వేర్లు, ముక్కామల వెంకన్న యాదవ్,

# వైభవంగా మహా శివరాత్రి

## - శైవక్షేత్రాలలో పోటెత్తిన భక్తజనం

*నేరేడుచర్లటౌన్(రూరల్) ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మహా శివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకొని మండలంలోని ప్రముఖ శైవక్షేత్రాలన్నీ భక్తజనంతో పోటెత్తాయి. సోమారం గ్రామపంచాయితీ పరిధిలో గల చారిత్రాత్మక దేవాలయం సోమప్ప సోమేశ్వర ఆలయానికి శనివారం తెల్లవారుజాము నుండే దైవదర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయ కమిటి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టడంతోదైవదర్శనం సాఫీగా సాగింది. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజితదంపతులు, నల ్లగొండ పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి మాజీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వేరువేరుగా స్వామివారిని దర్శించుకొని స్వహస్తాలతో స్వామివారిని అభిషేకించారు. ఎంపి, ఎమ్మెల్యేల రాకను పురస్కరించుకొని ఆలయ కమిటి అధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలుపూర్ణకుంభంతో ఘనస్వాగతం



పలికారు.ప్రత్యేక పూజల అనంతరం పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన మంచినీటి శిబిరాన్ని, లయన్స్‌క్లబ్ ప్రసాదం పంపిణీ కార్యక్రమాలను తహసిల్దార్ వి.సరిత ప్రారంభించారు.పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన కర్నాటి వంశీ దంపతులు స్వామివారికి రూ.1.5 లక్షల విలువైన వెండి నాగాభరణాన్ని విరాళంగా అందజేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు ఏర్పడకుండా నేరేడుచర్లఎస్ఐనవీన్‌కుమార్ సిబ్బందిని మొహరించి ట్రాఫిక్ పర్యవేక్షించారు. నేరేడుచర్ల పట్టణంలోని అన్నపూర్ణ



సమేత విశ్వేశ్వరాలయంలోను భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ప్రత్యేక అభిషేకకార్యక్రమాలు శాస్రోక్తంగా జరిపించారు. ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు భక్తుల ఏరా ్ట్లనుపర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, బిఆర్ఎస్ నేరేడుచర్ల మండల, పట్టణ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, చల్లా శ్రీలతారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జడ్పీటిసి నర్సయ ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయులు, పిఏసిఎస్ చైర్మన్లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, కల్లూరు, సోమారం, బూర్గులతండా సర్పంచ్‌లు పల్లెపంగు



నాగరాజు, మధురవాణి, రోజానాగునాయక్,వాసవి వనితాక్లబ్‌ల పిఎస్‌టిలు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య,ఈగా భాగ్యలక్ష ్మి, పొలిశెట్టి అశోక్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణరెడ్డి, సోమప్ప ఆలయ కమిటి సభ్యులు,ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి జరగలేదనడం అవాస్తవం

**బిల్లుల జాప్యం వల్ల ముందుకు రాని కాంట్రాక్టర్లు**

**అవిశ్వాసం పార్టీ నాయకత్వం చూసుకుంటది**

**మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు**



*చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టిన మూడేళ్ల కాలంలో రెండేళ్ల పాటు కరోణా విపత్తు, వర్షాలు, వరదలతో అభివృద్ధి ఆలస్యం అయ్యిందన్నారు. మున్సిపాలిటీ ఆదాయం రూ.11 కోట్లకు పెరిదిందన్నారు. సుమారు రూ. 12 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. నాగుల కుంట అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులు రూ.30 లక్షలతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మున్సిపల్ కోర్టు ఏర్పాటు చేయడం కోసం మున్సిపాలిటీ నుంచి రూ.25 లక్షలు వెచ్చించామన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో రూ.8 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు సముదాయాన్ని నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయన్నారు. రూ.60 లక్షలతో పైలాన్ పార్కు సుందరీకరణ, తంగడపల్లి రోడ్డులో సెంట్రల లైటింగ్ పనుల ప్రతిపాధనలు పంపామన్నారు. బంగారిగడ్డలోని స్మశాన వాటిక అభివృద్ధి కోసం రూ.1.30 కోట్లు, మున్సిపాలిటీలోని మరో 14 స్మశాన వాటికల ఆధునీకరణ కోసం నిధులు కేటాయించామన్నారు. అభివృద్ధి పనుల్లో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రాధాన్యత క్రమంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లుల మంజూరులో జరుగుతున్న జాప్యం కారణంగా పనులు చేపట్టడం కోసం కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతో పనులు మధ్యలోనే వదిలేసి వెళ్లారన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో మున్సిపాలిటీలోని 20 వార్డులకు రూ.16 కోట్లను వివిధ అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. త్వరలో రూ.50 కోట్లతో మున్సిపల్ శాఖా మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. 1వ వార్డులో రూ.87 లక్షలు, రెండో వార్డులో రూ.62 లక్షలు, 3వ వార్డులో రూ.57 లక్షలు, 4వ వార్డులో రూ.68 లక్షలు, 5వ వార్డులో రూ.52 లక్షలు, 6వ వార్డులో రూ.1.04 కోట్లు, 7వ వార్డులో రూ.72 లక్షలు, 8వ వార్డులో 83 లక్షలు, 9వ వార్డులో రూ. 1.03 కోట్లు, 10వ వార్డులో రూ.61.8 లక్షలు, 11వ వార్డులో రూ.64 లక్షలు, 12వ వార్డులో రూ.83 లక్షలు, 13వ వార్డులో 83.80 లక్షలు, 14 వార్డులో 85.30 లక్షలు, 15వ వార్డులో రూ.57 లక్షలు, 16 వార్డులో స్మశాన వాటిక అభివృద్ధి నిధులతో కలుపుకని రూ.1.70 కోట్లు, 17వ వార్డులో రూ.66 లక్షలు, 18వ వార్డులో పైలాన్ పార్కు అభివృద్ధి నిధులతో కలిసి 1.40 కోట్లు, 19వ వార్డులో రూ.85 లక్షలు, 20 వార్డులో రూ.68 లక్షలతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి జరుగడం లేదని, నామ మాత్రంగానే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారని, ఇటీవల మున్సిపల్‌లకు చెందిన 16 మంది కౌన్సిలర్లు ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణం అందజేసిన సమయంలో పలువురు కౌన్సిలర్లు అభివృద్ధిపై ఆరోపించారు. దీనిపై చైర్మన్ రాజు స్పందిస్తూ తనపై అవిశ్వాసంపై సంతకం చేసిన బిఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు విషయం పార్టీ అది నాయకత్వం చూసుకుంటుందన్నారు. చట్ట పరంగా అవిశ్వాసాన్ని ఎదుర్కొంటామన్నారు.

# శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు



*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

నల్లగొండ జిలా ్ల వ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలు ఓం నం:శివాయ నామస్మరణతో దేవాలయాలు మారుమోగుతున్నాయి. ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు దేవస్థానాలను సరా ్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు వేకువజాము నుండే పరమేశ్వరుని సన్నిధికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ పరమేశ్వరులను కొలిస్తే ముక్తి లభిస్తుందనే నమ్మంతో మహా శివరాత్రి ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతే కాకుండా ఉపవాస దీక్షలు చేశారు. లింగార్చనలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేక పూజలు, శివజాగరణతో భక్తిభావం ఉట్టిపడేలా శైవక్షేత్రాలు దర్శనమిస్తున్నాయి. శనివారం జిల్లా కేంద్రంలోని పానగల్‌లోని పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలతో పాటు పట్టణంలోని ఆయా దేవాలయాల్లో శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున 3 గంటలకే సర్వదర్శనం, ఉదయం 4 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎస్పీ అపూర్వరావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమీషనర్ కెవి రమణాచారి తదితరులు ఛాయా, పచ్చల సోమేశ ్వరాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వీరికి పాలక మండలి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. డిఎస్పీ నర్సి ంహారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రస్మా ఆధ్వర్యంలో భక్తులకు ఇబ ్బందులు కలగకుండా బస్టాండ్, గడియారం సెంటర్, భాస్కర్ టాకీస్, విటి కాలనీల నునండి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఛాయా సోమేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారుజామున స్వామి వార్ల పల్లకిసేవ, అగ్నిగుండాల కార్యక్రమాలు చేపట్టనున్నారు. సాయంత్రం తెప్పోత ్సవం, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు జరపనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, సభ్యులు తిరుమల్‌రెడ్డి, ఆలయాల అర్చకులు,

# అభిషేకం, పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

*సూర్యాపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన అభిషేకం పూజా కార్యక్రమంలో శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో మహాన్యాస రుద్రాభిషేకం, శనితయోద్రశి పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుండి బక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.